The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండపత్రిక

తూప్రబజారు, హైదరాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపఁబడును

సం॥చందారూ ౬-౦-౦ అర్థ ,, ,, ౩-౦-౦ విడి ప్రతిక ౦-౧-౦	**GOLKONDA PATRIKA** HYDERABAD, Dn.) THURSDAY 28-2-1935 103591	ప్రాతపత్రికకు వెల ప్రత్యేకము

సంపుటము ౯ } శా.శ. ౧౮౫౬ శ్రీభావనామసం॥ మాఘ బ॥ ౧౦ గురువారము ౨౬-౫-౪౪ ఫ. { సంచిక ౨౦

భావకవిత్వము క్రొత్తదికాదు

ప్రాచీనకవులు యెఱిగినదే.

శ్రీయుత ప్రతాపరెడ్డిగారి యుపన్యాసము

గతశుక్రవరము వాడు ...... యువజన ఆంధ్రసమితిపక్షమున జరిగిన మా. నాగభూషణరావుగారి ఉపన్యాసమునకు అగ్రాసనత వహించి శ్రీయుత ప్రతాపరెడ్డిగారు యిచ్చిన ఉపన్యాససారాంశము క్రిందయొసగబడుచున్నది.

ప్రాచీనాంధ్రకవులు

ప్రాచీనాంధ్రకవులను నేను ఆయామతరగతులుగా విభజించుచున్నాను పౌరాణికకవులు, మతకవులు, చారిత్రకకవులు ప్రబంధకవులు యక్షగానములు, గేయములు, సుద్దులు, వీరగీతములు వ్రాసిన కవులు. యీతరగతులలో మొదటియిద్దరుమాత్రమే ఉత్తమతరగతికిచేరినవారు. ఆకవులు యేరసమునకు యేవృత్తము అవసరమో, యట్టిశైలి అవసరమో అరవాక్యయము బాగుగా సుగ్రహించినవారు. తత్రాపికవులు శబ్దప్రాధాన్యముగలవారు కానిచో భావానుగుణ్యమైన శైలిని యుపయోగించుచు వచ్చినవారుకారు.

భారతకవులలో నీపద్ధతి బాగుగా వ్యక్తమగుచున్నది. తిక్కన రౌద్రభీభత్సరసములను ప్రకటించుపట్ల విశేషముగా సంస్కృత పదములను ప్రయోగించినాడు. మరియు మత్తేభశార్దూలములలోను స్రగ్ధరలోను, యీరసములను వ్యక్తపరచినాడు. భీముడు కీచకుని చంపబోవునపుడు అతనికోపము మయిట్లు వర్ణించినాడు.

ఒకనుగొప్ప కోపవేగమున కన్నులనిప్పులరాలనంగముల్
దనరగ సాంద్రఘర్మ సలిలంబులు గ్రమ్మ విశాలవక్షపీ
ఠనరటదాస్యరంగ వికటభ్రుకుటీచటులప్రవృత్తన
ర్తనఘటనాప్రకారభయదస్ఫురణాపరిణద్ధమూర్తియై

ఈపద్యము వినినంతనే యిది అర్థము గాకున్నను భీముడు యేదో ఘోరచేయబోవుచున్నాడనిమాత్రము పాఠకులు తప్పక గ్రహింపగలుగుదురు.

శృంగారాది రసములు ప్రకటించుచో అచ్చతెనుగు పదములను విశేషముగా ప్రయోగించి సీసపద్యము లటవెలది. తేటగీతములు ఉత్పల చంపకములు ప్రాచీనకవులు వాడియున్నారు. ఉదాహరణార్థము.

సీ. లలితంబులగుపట్టె యులచప్పుడింపార
        వచ్చేకైదండల నల్లవచ్చి
మెఱుగుమేని నెత్తావి సుడియంగబయ్యెద
        సగము దూలించిపై మగుడ దిగిచి
బోలెను నెలకొన్న లీలన్ గాలుముడిచి
        చెంపంబు దొలఁగఁ జేరనిలిచి
తెలిగన్నుఁగవనెపై చ్చెలియైన లేఁత
        చ్వాలయంగ సరసంపు బలుకులికి
తే. మెల్లయురాగంపు చెయ్యలు మెయిక్రొనంగ
        నెడద సొగయంచుమాటల నెలమిమిగుల
నిమ్మనముక్కిఁ గొలుచున న్నెలతలుండె
        విరహాకారసైరంధ్రి గోరఁదగుచు.

తిక్కన స్త్రీపర్వములో మొత్తము ౨౭౩ పద్యములు వ్రాసినాడు. అందు సాధారణముగా వ్రాయుచట్టికందము ఉత్పలమాలాదులు గాక ఉత్సాహ, మధ్యాక్కర, తరువోజ, వినోదిక, మాలిని, మత్తకోకిలవంటి వృత్తములను తెలుగున వ్రాసినాడు. ఆపర్వములో శోకరసము ప్రకటించుట అవసరముగనుక దా, నికి అనుగుణ్యమైన వృత్తములనే ప్రయోగించి యున్నాడు వాచవసోమడు గొప్పసంస్కృతపండితుడు. సాహిత్యరసపోషణ పదవిధానచక్రవర్తి యనువాడతడు. అవసరమగుచోట త్రిసమాసము లతో గూడిన పద్యములు వ్రాసినాడు.

కదనయుధ్ధ్వర కలితకాదంబిని
        లహరీపరీత కోలాహలంబు,

ఇట్టులనేకములుగలవు. కాని వేశ్యావరసప్రకటనాదులందు అచ్చతెనుగునే విశేషముగా వాడినాడు

చ. తిరిపెనకూడు తెచ్చినలుదిక్కుల
        బోటులు తిందిబెట్టగా
బెరిగిన బొట్టతోడనొక పిటపరుగా
        దొరకొని చెల్వేగా
సరవగొనంత పట్టుకొని వాగర
        గొన్న బలే! యెటుంగట

కస్తూరి పలుమారు పూమెచుపయి
        గారితనంబున యుట్టిగట్టినక్.

అని వర్ణించినాడు. పింగళిసూరన కేవలము శైలియందే గాక కథాసంవిధానమందును నూతనమార్గమును త్రొక్కినవాడు. తెనాలి రామకృష్ణుడు వ్రాసిన పాండురంగమాహాత్మ్యములోని నిగమశర్మోపాఖ్యానఘట్టము చాలయుత్తమముగానున్నది. నిగమశర్మ యొక్క గుణములను వర్ణించినాడు.

క. ఉహ్హానవతో మూస్త్ర యూరకనొల్లకుకాని
        విరహజ్వరార్తి చే నెచ్చనూర్పు
సంధ్యను ప్రాగ్జాంజలిఘటింపనొల్లకు గాని
        యెరగుసిర్యాక్షి సాయితలకర్థి.

ముక్కుతిమ్మన వ్రాసిన

జలజాతాస్త్రవాసనాది సుకృపాంబ్జా భాజనంబై
తేవత్సే. లతోగ్లికోయుధ్ధో కన్ను ......
శిరమున్పోవ పాదపుష్కరంబునకే దొలగం ప్రోవేల తొంగి

ఈపద్యము యింకెవ్వరైన వ్రాసిన కాలితో తన్నను అని మోటుగా వర్ణించియుందురు. కానియీకవి త్రొలగంద్రోసెనని సుకుమారముగా వర్ణించినపదములు అక్షరలక్ష చేయును.

మధ్యయుగకవులలో హాస్యము అందునను హాస్యరసమందును, నూతనవర్ణనలందును, రమ్యకథారచనలోను, నుతనశైలిలోను వ్రాసినవారిలో శుకసప్తతి కర్తయగు కదిరీపతి ప్రశంసార్హుడు, అగ్రగణ్యుడు. అందరుకవులును విరహతాపమును వర్ణించుచో చంద్రమన్మథ వసంతవాయ్యాదుల యుపాలంభము చేసిరి ఇది అనుభవసిద్ధము. కాని కదిరీపతి వర్ణకకుడు ఒక బ్రాహ్మణుని విరహచేష్టలనిట్లువర్ణించినాడు.

సీ. ఒడిలోన పంచాంగ మెంచుకొన్న దికాన
        కటుపోయెనను నూర్తిలివెదకు
అపుడుభక్తి యొనర్ప యప్పవత్తి పంక్తి
        తింటినాయనియంటి తీరవవడుగు
పనితేనిపనిదీధి పనికేగి క్రమ్మరి
        యాత్మగృహమంచు నిల్లిల్లుదూరు
కుమచవోకటిక్రీ సరియెవ్వరోయిట్లు
        కట్టిపోయిరటంచు కలవరించు

ప్రాచీనకవులలో ముఖ్యముగా ప్రతియాంధ్రుడును చదివి ఆనందించదగినకవులు వేమనారకవి. శ్రీనాథుడు. జక్కన. కదిరీపతి. సూరన గౌరన, మంచన, అనంతామాత్యుడు, పాలవేకరికదిరీపతి, శేషన అను నాయకుఖ్యులు.

అంధవాఙ్మయము యొక్క క్షీణదశ అప్పకవితో ప్రారంభమగుచున్నది. అప్పకవి మరియితరసమకాలిక లాక్షణికులు మహాప్రబంధలక్షణములును శాసించుటచేత యీమన్నూరేండ్లనుండి ఉత్తమకావ్యములు మనకు లభించుటలేదు. ఈప్రబంధకవులు అందరు ఒకటేవిధమైనకథ. ఒకటేవిధమయిన వర్ణనలు వ్రాసి శబ్దాలంకారములకు యెక్కువ ప్రాముఖ్యమునిచ్చిరి. ఈప్రబంధకవులలో శృంగారము ప్రాధాన్యము. అందు కూడమంది రమ్యమైనవి శృంగారోన్మాదముతో నిండినట్టి కవి మల్లారెడ్డి శబ్దాలంకారములకు ప్రాధాన్య మిచ్చినరీతిని యితరులను ఆక్షేపకారముగ చేసిరి.

సీ. గోపురగోపురగోపురప్రతిమంబు
        కల్పద్రుము కల్పద్రుమ గొరవరంబు
సారంగసారంగ సారంగనయనంబు
        మనసోబ్జ మనసోబ్జ శోభితంబు

ఇట్టిపద్యములు బహుళముగాతెయున్నవి

ఇదేకాలమందే నారదీకవులు బయలుదేరి ద్వ్యక్షరి, త్ర్యక్షరి, చతురక్షరికావ్యములు వ్రాయుటయేగాక గోమూత్రిక, రథబంధాదుల విచిత్రశిల్పములతో కవితవల్లుట యేకాక్షరి, ద్వ్యక్షరి పద్యములు వ్రాయుట గొప్పతన మంచింపుచున్నారు.

అధునికకవులు యీప్రబంధకవులను చూచి విసుగెత్తి వీరికిపూర్వము ఉండినకవులయొక్క ప్రాశస్త్యమును గమనించక భావకవిత్వమను నూతనపథమును ప్రారంభించినారు భావకవులనువారు గ్రామ్యములో వ్రాయుట. ప్రాసయతిమానవదలుట. పాటలువ్రాయుట, యివి ప్రధానముగా చేర్పాటుచేసికొనియున్నారు. యీపద్ధతినికూడ ప్రాచీనులు యెన్నడో మొదలుపెట్టి చూచినారు. కర్నూల్లు లోని గండ్రానిన్సింహాకవి భాషీయదండకము కన్నడము గ్రామ్యముగా వ్రాసెను.

అయొలేయేలకోరాచి బోమాచి
కామాచ్చి కొడుకకో తల్లిదేపిచ్చి॥
ఇత్యాదిగా వర్ణించెను.

నెల్లూరుప్రాంతమునకవియొకడు చంద్రశేఖర శతకము నెల్లూరు గ్రామ్యములో వ్రాసెను. హనుమాదిదిమ్మకవి సర్వేశ్వర శతకము గ్రామ్యముపయోగించెను మల్హార్ద్రి బంటికవులు అయాప్రాంతములకు అనుగుణ్యముగా అచ్చటచ్చట గ్రామ్యము వాడిరి. పాటలను ప్రాచీనులుచాల వ్రాసినారు. ఇప్పుడుమరిప్రసిద్ధముగా కట్టినమనము ఆనందదాయక నిదర్శనము. ఈదేశమంతటను యెంకయ్య చంద్రిమ్మపాటలు గ్రామజనులు విశేషముగా పాడుకొందురు. వానియొక్క నూతనావతరణమే యెంకిపాటలు.

తందనాలపాటలు చాలమంది ఆదరించుటలేదు. కాని నిజమయినకవిత్వము చారిత్రకవిషయములు యీతందనాలయందును మనకు లభ్యమగును. బొబ్బిలి పాపారాయని యుద్ధము వర్ణించునప్పుడు వినువారలలో ప్రతివానికిని ఉద్రేకము కలుగును. ఇట్టిదేశీయము యే ప్రబంధములోని వీరులకథలు చదివిననుకలుగుటలేదు బొబ్బిలిలక్ష్మియొక్క మరణము వర్ణించునపుడు కంటతడిపెట్టనివాడుండడు. కానిమహాభారతమునందు గిరికయొక్క విరహమునుగాని చదివినను యేడ్పుటలేదు.

గేయములు అనవసి విశేషముగా మన్యముగమంత ప్రబలియుండెను. పోతులూరి వీరబ్రహ్మము, యోగంటిప్పగంటి మతబోధకులు పాటలద్వారా బోధచేయుచుండిరి,

పుట్టుటయెట్లను గిట్టుటకొరకే
పుణ్యమేమిరా జోరెన్నా;

ఇట్టిపాటలు పండితపామర జనాకర్షణీయమైయుండెను. అప్పకవికూడ లాలిపాటలు దవళాలు. సువ్వాలు, లక్ష్మీకల్యాణపాటలు మున్నగువానికి ఛందస్సును వ్రాసియుంచినాడు.

కావున ప్రాచీనములో, భావకవితకూడ విశేషముగా ప్రచారములో నుండినట్లు కనబడుచున్నది.

ఆంధ్రభాషనుగురించి బాగాశిథిలమై నెవికిల్లు ఆంధ్రీకరణ విశేషముగా నెరుగరు. ఆంధ్రకవులలో ఒక్కనేను న్నచుమాత్రమే అంగ్లమందుభాషాంతరీకరణముచేసినాడు. కాని అంధ్రకవులలో అనేకులు ఆంధ్రేతరులు తెలిసికొనదగినవారు కలరు. ప్రాచీనకవులనుగురించిగాని ఆధునికులనుగురించిగాని యాంధ్రేతరులు తెలుసుకొని ఆంధ్రభాషకు గౌరవము కలిగించవలెననిన మనలో ఉత్తమగ్రంథములను ఆంగ్లములో ప్రకటించవలెను.

జాబులు

గొల్లలు శూద్రులే యాదవులనుట కల్ల!

అయ్యా! యిదివరలో మీపత్రికలో గొల్లలకు యాదవులకు ఏమిబాధ రాయణిసంబంధమని వ్రాసినారు. నిజమే! గొల్లలు గొల్లలే యాదవులు యాదవులే భోజరాజాన్వయరాజుకు ఎంత సంబంధమో గొల్లలకు యాదవులకు అంతే సంబంధము. కొన్నియీ కాలములో అందరు బ్రాహ్మణులైనప్పుడు గొల్లలు యాదవులౌటలో యేమి చిత్రము, అయినా మీ పత్రికలో శంకాసమాధానము చేయుదునని వ్రాసి రెండుమూడు నెలలు అయినను ఒక గొల్లకూడ తనయాదవత్వమో లేక క్షత్రియత్వమో లేక యేదియో ఒకటి నిరూపించరాదా? చిత్రము!!

యాచపల్లెల లోకులవల్ల పీడ

ప్రస్తుతమున విద్యాజ్ఞానము సార్వత్రికము. ప్రాచీన సారస్వత మితిశృతులకు సాధనభూతమగుటకుబదులు కేవల ప్రభుత్వోద్యోగులకు మాత్రము పకరించుచున్నది. విద్యాధికులు ప్రాచీన పరిశ్రమలపట్ల నిరాదరణము జూపివానిని యవలంబించకుండుటచేత వృత్తులు (చేతిపనులు) సాధారణముగా విద్యావిహీనులపరమై వారివంశపరంపరగా వచ్చుచున్నవి. అందువలన ప్రాచీనవృత్తులలో నవీనమార్పులు కలుగక నానాటికి సన్నగిలి నామమాత్రావశేషము గనున్నవి. బళ్ళారి గొంగళ్లు, బ్రహ్మపురము పీతాంబరములు, కాశ్మీర శాలువలు, కాశీ యుత్తడిసామగ్రులు, ధర్మావరపు [illegible] ... [illegible]

[illegible]

గురు శ్రీరం[illegible] సంచికొరకు [illegible] మార్పు [illegible] ప్రాచీనకవులచరిత్రములు సంక్షేపముగా సంగ్రహింపడినవి ... [illegible]

ఈసంచికలో ప్రకటింపబడినకవుల ఇతిహాస పరిశోధనా ... [illegible]

బాలికల ఉన్నత పాఠశాల

[illegible]

జిల్లాల వార్తలు

పద్మశాలిబాలిక బావిలోపడుట

[illegible]

గోలకొండ కవులసంచిక

ప్రజామిత్రపత్రిక అభిప్రాయము

[illegible]

ముసలమ్మ బావిజూచుకొనుట

[స్వ. విలేఖరి]

మొగిలిగిద్ద; ౧౫-౫-౪౪

పతిమొహమ్మను అనువారిని భార్యభర్త గతించినపిద ప వితంతువగుటను నిన్నలపంటవ్వు గారూ చుకొనుచు ఆయూసుయొ గ్గ చేయుండి జీవనము గడుపుచుండె అప్పటికకూడ అనుమాస ముల క్రిందట పరలోకగతురాలాయెను. అవృద్ధమాత కూతు ను జోగొట్టుకొని జీవింపనొల్లక సదా ఆయమ స్మరణ చేయు చు ఏడ్చుచునుండుచుండెడిది. నేటియుదయమున రాగంట లనుండి తనయనుపులను బాయుటకు కొన్ని కాపులు వెనకను వండుబడనుండెంచుట కొటతో లువారుకవి పెట్టి అచ్చటినుండి తరిమివేసిరి. కొంతపట్టి పూర్తిగా గాలించినవృద్ధ దృఢనిశ్చయు రాలగుటచే నుదరొక బావియందుపడి తనఇష్టమును పూర్తిగా వించుకొనెను. ఈసంగతి పోలీసువారికి తెలియగానే వచ్చి శాసనానుసరణగాలించి శవమును వారసులకొప్పగించిరి.

ప్లేగువల్ల కేసులుఆగుట

మొగిలిగిద్ద ౧౩-౬-౪౪

ప్లేగువలన కేసులగుటచే జనులందరు గ్రామమువకు వెలపలనే నివసించుచున్నారు. పాఠశాలకూడ గుడిసెలలోనే పనిచేయుచున్నది. పిల్లలుఇదివరకు సరిగా బడికి వచ్చుటలేదు.

గ్రామమునందలి కొందఱుతుంటరులు సాహుకారుల గుడిసెలపయి రాత్రి రాళ్లువేయుచుండిరి. పోలీసు అమీను గారుపోలీసుని వారిని కొందరినిపట్టి శిక్షించిరి. సందడి పూర్తిగాతగ్గకపోయినను కొంతమాత్రముతగ్గినది.

ఒక (ఒరకస్త్రీ) ప్లేగువలన మృత్యువాతబడినది. ప్లే గుఆరంభమునుండి ఇంతవరకు రాకేసులుమాత్రమే అయినవి.

వెలికట్టె ౧౭-౫-౪౪

ఈ గ్రామస్థులుకూడ ప్లేగువలన గ్రామమునవదలి గుడి సెలలో నివసించుచుండిరి. వారు పదునైదుదినముల క్రిందట నొకగొప్పవాళ్లవానపడుటచే ఆబాధనుతాళలేక గ్రామమున ప్రవేశించిరి వారట్లు గ్రామమున్ప్రవేశించగానే, "దర్శనము తల గకుండ వచ్చిరి" యన్నట్లు రెండుకేసులు ఆయెను. అం దువల్లవారు మరల గ్రామమువదలిరి.

విదేశవస్తువులవసరమా?

మెదకు ట్రెయినింగు కళాశాల

పారస్వాతసంఘమువారిచర్చ

మాసంఘపు కూటమందు జరిగిన రెండుసోమవారా ములందు స్వదేశి, విదేశవస్తువుల మంచిచెడ్డలనుగూర్చి వాగ్వాదము జరిగినది. స్వదేశవస్తువుల ప్రశంసించుచు జి. ప్రకాశముగారు మాట్లాడుచు, నాటిపాడ్చుబడికొనుటగూర్చియు స్వదేశము యొక్క మూలవిధినిగూర్చియు. పరిశ్రమవిషయములను గూర్చియు ప్రస్తావించిరి. ఇతరవిద్యార్థులు లేచి మనదేశవస్తు లు గణించవలెను. విదేశవస్తువులవాడుట దేశద్రోహమనియుచె ప్పి, సభికులమనస్సులందు దేశాభిమానము దయింపజేసిరి.

విదేశవస్తువుల నుపయోగించుటమంచిదని, కే.ఆశీర్వాదము గారువాదించిరి. తక్కువఖరీదుబట్టియు, అందముబట్టియు, పరదేశవస్తువులమన్నిక్కువ స్పష్టమగుచున్నదనిరి. మరియు విదేశీయులు శ్రేయించిన్యజనులేకను వెల్లడిజేయు టకును ఇదిమార్గమనిరి. వీరికి తానాదము బలపరచెను. కొం దరు మనదేశమునకు రైళ్లు, విద్యుద్దీపములు మొదలగునవసా గరికతసంబంధములు అవసరములు విదేశములనుండియే రావల సియున్నది గనుక విదేశవస్తువులత్యావశ్యకములనిరి.

ఉభయపక్షముల ప్రతినిధులు వాదములు ముగిసినప్పుడు సభ్యులు ఓటింగులో స్వదేశవస్తువులే మంచివని అధికసం ఖ్యాకులచే తీర్మానింపబడెను.

ఇట్లు

మెదక్ట్రెయినింగు	}	మరిపల్ల యేసురత్నము
మెదక్, ౧౫-౬-౪౪	}	కార్యదర్శి.

బ్రిటిషు సైన్యమునకు గొర్రెల, మేకల విక్రయము

కృష్ణాజిల్లాలో అమ్మకమునకు ఉంచబడిన ఆయాకీకి ౧౦,౦౦౦ రు. ౧౦,౦౦౦ రు.ల విలువగల చందాల నుపయోగించుచున్నారు. ఆసరుకులన్నిగా చేసినతరువాత యీ మాసాంతములో మన్నచోటులకు తోలుకొని అమ్మకారికి బట్టియిస్తారట.

నేలకొండపల్లి దేవాలయవ్యవస్థ

కమిటీయేర్పడుట—మరల మొదటిఅర్చకుడు

నేలకొండపల్లి గ్రామమున ఒకఅనాదియైన శ్రీవెంకటే శ్వరస్వామి దేవాలయముకలదు. ఇయ్యది ప్రాచీనకాలమున గ్రామశాస్త్రమున అర్యులచే నిర్మింపబడినది. దీనిపరిసరంబు వనే ఒకనది ప్రవహించుటచే ప్రేక్షకులకును, అర్చకులకును మిక్కిలిఅనుకూలము కలిగియున్నది. యీదేవాలయమునకు సుమారు వెయ్యిరూపాయలకుపైగా, అగ్రహారము, యీనామ్, ఇనాము మొదలగు అస్తిప్రభుత్వము వారొసంగినది కలదు. అర్చకులవారికి ఆస్తిపై నలభై సంవత్సరములనుంచి హక్కుగలిగి విరాటంకముగ స్వేచ్ఛాచారులై ప్రవర్తించు చున్నారు. కొనిచటికొందఱు భూగిరిపుర వాస్తవ్యులుజనా బ్ దుర్బరంతాలూకాముగారితో అర్చకులవడువడిని గురించి యీసదర్పృత్తాంతము సవివరముగ విజ్ఞాపనపూర్వకముగ ని వేదించికారణాంతరముల నిష్పక్షపాత న్యాయాధికారులగుటచే యీసంగతిని విచారణసల్పిరి. విచారణలో అర్చకులవారు దేవాలయములోని స్వామివారి యాభరణములను స్వప్రయో జనావశ్యకతనుబట్టి తామువినియోగించుకొనినట్లు ముఖ్యాక్ష మొనరించిరి. తదనంతరంబు జనాబువర్యుడు తాలూకాను గారు తామువిచారించిన వాస్తవమును పయియధికారుల కెఱిగించిరి. ఇంతలో పైనుడుటనవలన ప్రజలు ప్రభుత్వ వ్యవస్థాపనప్రణ్యాయ ముకొనియాడుచు వంతవి పగల తిరునామాసన్న మైనదారియు నన్ను సదనల్పహాంపుహక మొసరావ్యమునంచి అర్చకులవారిని తొలగించిక మేటి అనగా పెద్దమనుష్యుల సంఘమొకటి యే ర్పాటుచేసి కమిటీసంఘ యాజమాన్యము క్రింద నేదేవాలయ సంబంధ యావత్కార్య కలాపము జరుగవలెననియు వెంటనే సంఘనియమావళి సిద్ధపరచి పదయిల్మ్యాహిమికి పంపవలెనని యుఆజ్ఞయిచ్చెను. తదాజ్ఞానుసారముగ యీసంఘమువారు పూజారిని తొలగించి దేవాలయమును స్వాధీనపరచుకొని మిక్కిలి శ్రద్ధతో దేవాలయ నిర్మాణమునకు సుమారుఅయిదు వందల రూపాయలబుణము తెచ్చి, ఆలయవ్యవస్థావిషయ ములను సమాలోచించుటకు గడంగిరి. యీవ్యవస్థలో అర్చ కులవారు మహాకమె అవ్వల్ తాలూకారు జలేదరంగిలోని న్యాయాన్యాయముసాగించి కిరువుకరణ అవ్వల్ లు తాలూకారు గారికిని గ్రహములవలన దేవాలయము అతిగిపూజారి స్వాధీనపరచుటకు అనుమతిని సంపాదించి భూగిరిపురి ప్రవేశించిరి, అసమయమున కమిటీవారు కలసమయ తహశీలారుగారి సాయంపయిన దేవా లయతాళముపగులగొట్టి అర్చకులవారు స్వాధీనపరచుకొనిరి. పిదుగువంటి యీవార్త వినుటతోడనే సంఘముకారిపరి యత్న ములు వ్యస్తవ్యస్తమై వ్యవస్థకు భంగముకలుగగా వారివారి కొందోళనములతో విఫలమనోరథులైరి. ప్రస్తుతదేవాలయ స్థితి అధ్వాన్నముగ నున్నదనుట నిఱుమాత్రమైన సంద యుములేదు. గర్భగోపురముతప్ప ఆలయప్రాకారము మన్యము అన్నియుకూలి భూమట్టమయినవి. చివరకు స్వామివారికలం కరించుటకు నూతనవస్త్రములుపహితము కఱువైనవేమో! ఆలయపూజావిధానము సకాలమునకు సశాస్త్రియముగ జరు గుచుండుటలేదని చెప్పుటకవకాశము గలదు. దేవాలయపు తలుపులు బట్టాపీటలు మొదలైనవి పాడైపోతున్నవి. స్వామివారిసొత్తున రపోషణకు ఉపయోగపడకుండేవున్నవి. ప్రస్తుతము అ ర్చకులవారుమహాకమె అవ్వల్ తాలూకారిలో వ్యాజ్యమునం ఘటముగ సాగించుచు అనందసాగర డోలికలలో నోలలా డుచున్నారు. మహాఘనతవహించిన నిజాము ప్రభుత్వమువారు పూర్వపుపరికోరము యీదినిమిత్తమై కమిటీచిరస్థాయిగా నెలకొల్పి దేవాలయవ్యవహార వ్యవస్థాసౌకర్యములవారి స్వా ధీనమొనరించి ప్రజలదిక్కానము చూరగొనగలరని యూహిం చుచున్నాము.

ఇట్లు

కొండపల్లి సీతారామారావుపకీలు

హైకోర్టు

సహకార సంఘసభ

[ఒకవిలేఖరి]

తెంకరంపేట ౧౧-౫-౧౯౪౪ స:—

తాలూకాఅందోలులోచేరిన రంకరపేటలోనిమాఘ కృష్ణపాడ్యమి మంగళవారమునాడు సాయంత్రము ౫ ఘంట లనుండి రాత్రి నాగంటలవరకు జోగిపేట సహకారసంఘము లయిదెన్నిక్కువగారి అధ్యక్షతనసమావేశమున్నసభ జరుప బడెను.

ఈసభలో ప్రసంగించినవిషయములు, వారినామములు క్రిందసూచనగా తెల్పబడుచున్నవి.

౧ దేవతాప్రార్థన పాఠశాలబాలురు. తెలుగు, ప్రసం గం, ౨. అధ్యక్షులప్రారంభోపన్యాసము; ౩ జోగిపేట స ర్కారిపాఠశాల ప్రధానోపాధ్యాయునిచే పాఠశాలయొక్క ప్రశంస; ౪. రాంచినలారింగురావు ఖానిగి పాఠశాలయొ క్కఆర్థికము మ సర్కారిపాఠశాలలవలనగలిగే లాభములగురిం చి, ౫ శ్రీ॥ రామకోటి విశ్వనాథశాస్త్రిగారు మానవ జన్మనుగు గూర్చి; ౬. శ్రీ॥ కృష్ణదీక్షితులవారుప్రతివ్రతాస్త్రీధర్మముల గురించి; ౭. శ్రీ॥ కజవాడిహన్మత్ కవిగారు విద్యాబివమున్ స్త్రీలకుకూడా విద్యకావలయునని; ౮. శ్రీ॥ అనంతరామశా స్త్రిగారు ప్రజలు విశ్వము కావలయుననియు గ్రంథాలయం కావలయుననియు; ౯. వి. వి. రాకేశ్వర్ జోష్షిగారు మద్య పానాది దురభ్యాసములను వదలవలయునని; ౧౦. జైరావు అంజాజీ ఎమిల్ సాహెబు మెసమాలుగారు సహకారము యొక్క ఉద్దేశములగూర్చి; ౧౧. పాఠశాలయొక్క విద్యార్థు లు సత్యమునుగురించియు, పారిశుధ్యతనుగురించియు; ౧౨. దేవతాప్రార్థనచేసినపిమ్మట సభముగించిరి.

టప్పా సౌకర్యము

ఇదేసంవత్సరం ౧౯౪౩ సంచికపత్రికలో యీవూరిటప్పావిషయమై ప్రాసినపుటికీ అవిషయంలో ఈవూరిజనులు టప్పాజాబంసాహె బుగారికి, మోతెమీర్ సాహెబుగారికి దరఖాస్తులు యిచ్చి యుండిరి. ౧౨ రోజులుఅయినవి ఆవిషయమైయేమియును ఆజ్ఞ యివ్వలేదు.

కేంద్రసంఘమువారు ఇక్కడికివచ్చి గ్రామం సాహు కారులను గ్రంథాలయస్థాపనకై హితవుపదేశించిపోగలరు.

హరిజన పూజారులను తొలగించజూచుట

భగవంతుడుస్వప్నములో బెదరించుట

రుద్రంగినృసింహదేవాలయపుగాథ

కేంద్రసంఘ ప్రచారము

రుద్రంగి

౫-౫-౪౪ న శ్రీయుత చీటి వెంకటనర్సింహారావు దేశముఖుగారునుకలసి రుద్రంగియను గ్రామము సాయం త్రము ౬గంటలకుచేరినాము.

గ్రామజనసంఖ్యలు

ఈగ్రామము సిరిసిల్లాతాలూకాలోచేరినది. ఇచటగృ హాసంఖ్య దాదాపు ౭౦౦. జనసంఖ్య ౪-౫ వేలు యుండును.

౬-౫-౪౪ న ఈగ్రామముదేశముఖుగారగు శ్రీయుత చెన్నమనేని వెంకటనర్సింహారావుగారికోమాముల కేశవుండన పంసాకారముజరుపవిశ్చయించినందున పలుప్రదేశములనుండి వారిబంధుమిత్రులువిచ్చేసిరి. సుమారుపదిగంటలకు యీగ్రా మసమీపమున గుట్టపైనున్న నృసింహస్వామిదేవాలయమునకు బాజాభజంత్రీలతో వెళ్లి పంసాకారానంతరం ఎవరిబసలకువా రచేరుకుంటిమి. భోజనానంతరం పలువురుసమావేశమయినం దున ఆంధ్రోద్యమమునుగురించి పదినిముసములుపన్యసించి ఆంధ్రనిధికిద్రవ్యసహాయముచేయుగలరనికోరితిని. అం త మాతృభాషాభిమానులగుఆంధ్రప్రముఖులు యీసమయోచి తసందర్భమున తమశక్తికొలదిసారము యిచ్చిరి. కింది విధముగ స హాయము నొసర్చి పలువురకాదర్శప్రాయులైనందులకు వీరికెంతయుకృ తజ్ఞులైయున్నారము.

ఆంధ్రనిధికి విరాళములు

శ్రీయుత	లింగాలనారాయణరావు దేశముఖు రుద్రంగి రు.	౧
,,	నారాయణరెడ్డిగారు, మేనేజరు హిందూవిద్యా (శాంతిక్షేత్రము విజామాబాదు	౧
,,	వెంకటకోనారావుసర్ దేశాయిగారు, (శిరిశిల్ల	౫
,,	కే. వెంకట్రామారావుగారు కొల్లాపురం	౨
,,	జగన్నాథరావుగారు, మూరపాక	౧
,,	చన్నారకేశవరావుగారు, బోయినపల్లి	౧
,,	ఆర్. అనంతరావువకీలుగారు, శిరిశిల్ల	౨
,,	సత్యనారాయణరావువకీలుగారు ,,	౧
,,	రామచంద్రరావువకీలుగారు	౧
,,	హనుమాయలుగారు	౧
,,	వెంకట్రామానుజారావుగారు వేములవాడ	౨
,,	కేశవరావురావువకీలుగారు, సీతాపురము	౧
,,	వెంకట్రామారావుగారు, కేసంపేట	౧
,,	శ్రీనివాసరావుగారు, నారాపేట	౧
,,	నర్సింగరావుగారు, తిమ్మాపురము	౧
,,	రాంగోపాల్ రావుదేశముఖుగారు, కోరుట్ల	౨
,,	మలాన్గలనర్సింగరావుగారు చిన్నమెట్టుపల్లి	౧
,,	జయరాంరావు వకీలుగారు, శిరిశిల్ల	౨
,,	కొడిమాలధూతమయ్యగారు ,,	౩
,,	శ్రీనివాసరావు, మూరపాక	౧
,,	జగన్నాథరావు ఖ్యాయి మారపాక	౧
,,	నర్సింగరావుగారు బి ఏ. రుద్రంగి	౧
,,	బుచ్చారినర్సింగరావుగారు దేశముఖు మాదాపురం	౨
,,	చీటిజగన్నాథరావు, మేడుపల్లి	

,,	రాంరావుదేశముఖు గారు కుందూరు	౧
,,	రామగోపాలరావు దేశముఖు గారు బోయినపల్లి	౨
,,	వి. రామచంద్రరావుగారు శివరామపురము	౧
,,	లక్ష్మణరావుగారు గంభీరపురము	౧
,,	ఆయిలనేని గంగయ్యగారు మాచాపురము	౧
,,	రాజేశ్వరరావు దేశపాండ్యాగారు మారపాక	౧
,,	హనుమంతరావుగారు దూలూరం	౧
,,	చన్నమనేని లక్ష్మీకాంతరావుగారు శిరిశిల్ల	౧
,,	ధర్మవెంకటచొక్కారావు దేశముఖ్ గారు (భీమవరం)	౫
,,	రామచంద్ర నారాయణ మహారాజుగారు	౫౦_౦_౨
,,	చన్నమనేని వెంకటనర్సింహారావు దేశముఖ్ గారు ఇటిక్యాల	౨౦
,,	లింగాల రామదర్గారావు దేశముఖ్ గారు కోదిగొండ	౨౧౦
,,	వెంకటరావు సర్ దేశాయి గారు శిరిశిల్ల	
	(వాగ్దానము)	
	మొత్తము	౯౩౦_౦_౨

౩_౫_౪౪ న మధ్యాహ్నము శ్రీయుత చన్నమనేని వర్సింహారావుగారు వచ్చినబంధుమిత్రులందరికి నవీనపద్ధతినను సరించి అల్పాహారవిందునొసగిరి. తరుపరి పోటోలుతీయించుట యిత్యాదులు జరిగినవి.

విషాదకార్యము

శ్రీయుతులు బంధుమిత్రుల సంతోషపెట్టుటకు గాను, నూతనపద్ధతులపయి ద్రవ్యమువ్యయపరచుట సంతోషకరమయినవిషయము. కాని అక్రమమని తెలిసి మనసాపశ్చాత్తాపమునొందుచు దాదాపు ౩౦ పోతులజీవజంతువులను జంపి చుట్టపక్కముల సంతృప్తిపరచుట చాలవిషాదకరమయిన విషయము. యిట్టిశుభకార్యములయందు అనేకజీవజంతువులహింసించి జిహ్వాచాపల్యమునకై పాపమువడిగట్టుకొనుట విద్యావంతులకు శ్రేయస్కరము గాదని మనవిచేయుచు యిక ముందు శుభాశుభకార్యములందెప్పుడేని యిట్టిఘోరకృత్యములు చేయకుండునట్టుల ప్రయత్నించుటకు బుద్ధిమంతులుకృషిసల్పెదరని నమ్ముచున్నాడ.

కోరుట్ల

౯_౫_౪౪ న భోజనానంతరము రుద్రంగినుండిబయలుదేరి పాయంత్రి ౬ గంటలకు మెట్టుపల్లి చేరితిని. మరునాడు కొరుటో కొరుట్లయను గ్రామము చేరినాను.

గృహ, జనసంఖ్య

యీ గ్రామము జగ్త్యాలతాలూకాలోచేరినది. ఇచట గృహసంఖ్య దాదాపు ౨౫౦౦. జనసంఖ్య ౧౦౦౦౦ వరకుండును.

పాఠశాలలు

౧. మాధ్యమిక పాఠశాలయు, ౧ మహమ్మదీయబాలికాపాఠశాలయు సర్కారివారివిగలవు.

౧. వేదాన్తవర్ధని సంస్కృత పాఠశాలను, శ్రీమాన్ పేనాపతి నృసింహాచార్యులుగారు దాదాపుపదిసంవత్సరములక్రితము స్థాపించి ౬_౭ సం॥ములవరకు ౪౦_౫౦ విద్యార్థులకు అన్నపానాదులొసగుచు సంస్కృత విద్యాదానముచేయుచు, విద్యార్థులసౌకర్యార్థమై ఒకగ్రంథాలయమును నొకఆయుర్వేదవైద్యాలయమునుగూడ స్థాపించి వెంతోయభివృద్ధికితీసుకవచ్చి తుదకు పాఠశాలభవనము, రామానుజకూటములను రెండుదివ్యమైనభవనములు కట్టించసాగిరి. కాని పనిపూర్తి కాకేను ఎంతోపనికావలసియున్నది గ్రామము లొసహాయము లేదు. ఆచార్యులవారు వైరాగ్యదశలోయున్నారు. అప్పన మేమాత్రము లేదు. అభిమానులా అసలే కొన్యము చేయువదిలేక ఏకాంతవాసములోనున్నారు. ఇంత క్లిష్టపరిస్థితిలోగూడ ఆచార్యులవారు ధైర్యము కోల్పోవువారు కానందున ఒకఉపాధ్యాయునియుంచి ౭_౮ గురు విద్యార్థులకు విద్యాదానము చేయించుచున్నారు. వీరుసంస్కృతభాషయందేమి, ఆంధ్రమునందేమి అనర్గళపండితులని చెప్పవచ్చును. వీరిసత్సంకల్పము ఫలించుటకై భగవంతుని ప్రార్థించుచున్నాడ.

మాంసాహార విసర్జనము

యీ మహోత్సవ సందర్భమున ఆనగా ౧౦_౫_౪౪ తేది శిల్పాశాల లో జేరిన వారినాకెయరు గ్రామకొప్పురసులు. శ్రీయుత, శ్రీనివాసరావుగారు దేశముఖు నేటినుండి మాంసాహారము విసర్జించెదనని గట్టిప్రతిజ్ఞచేసియున్నారు. వీరి ప్రతిజ్ఞాభంగము కాకుండునటుల భగవంతుడు స్థిరబుద్ధి ప్రసాదించుగాక.

దేవాలయము, విశేషము

యీ గ్రామ బహిప్రదేశమున గుట్టపయియున్న నృసింహదేవాలయము మహార్నవమినుండి హరిజనులు పూజారులైయున్నారట. సుమారువంద కొలమ్ముకిరాద ఇచట వైష్ణవులు సహించలేక, ఈ గ్రామమందొరసానిగారితోవీరి అపూజారులవల్ల దుష్పరిణామముగూర్చి బోధించుచు ఒకసాధుపూజారినియుంచవలెనని దొరసానిగారికి విన్నవించుకొనిరట. స్వామిని అపవిత్రముచేయుటకై తీసుకొనివచ్చిరంటే పట్టుకొనివచ్చి దొరసానిగారికిచూపించగా అవి భగవన్మహిమవలన కల్లు పొలుగాను చేపలు పూరగాయలుగాను మారెనట. అంతనైష్ణవులకు తలవంపులై ఏమియుచేయజాలకపోయిరట. కాని దొరసానిగారు మనసులో ఈ హరిజనపూజారులను తొలగించి వైష్ణవమహాశయులను నిలుపవలెనని సంకల్పించినారట. అంతలో ఒకనాడు నరసింహస్వామి స్వప్నములోవచ్చి, "నన్నా ప్రియభక్తులైన హరిజనులను తొలిగించి యింకొకరిని పూజకై నియమించ సంకల్పించితివి. అందువలననీకు నష్టము కలుగును" అని చెప్పి అంతర్ధానమయ్యెనట. అంత దొరసాని గారు తమఉద్దేశ్యమునుమార్చుకొనిరని యు దేవాలయము ఎవరేని అస్పృశ్యత పాటించుటలేదనియు, ఈ స్వామియొద్దనున్న మహాత్మ్యముచుట్టుపక్కలనున్న దేవాలయములయందెచ్చటనైన లేదనియు నిచటివారు అనుకొనుచుందురు. నిచటివారు అనుకొనుచుందురని చూచినహరిజనుల దేవాలయ ప్రవేశవిషయమై బ్ర. వే. పుల్యకమామ పాశ్చాత్యశాస్త్రులవారు పలకొండపల్లియందు చెప్పినవాక్యములు ప్రమాణహేతువులని చెప్పగలను. నైజాంరాజ్యములో నిట్టిదేవాలయముండుటయు, స్వామి హరిజనపక్షపాతియై బ్రాహ్మణవాదులకు నవమానపరచుటయుగాక, భగవంతుడు జనులపాలిట కల్పవృక్షమనియు, గర్వితులగర్వభంగముచేయుననియు అందరును గ్రహించదగినవిషయము.

పరిస్థితులు

యీ గ్రామమందలిక సోదరులలో ముఖ్యులైనవారు కాశీయాత్రకేగుట కొరకై గ్రామములలో వెళ్లినారనియు, యితరులలో పైవముఖ్యులు ఇచ్చటలేనందున ౧౧_౫_౪౪ న కారులో జగ్త్యాలచేరితిని.

కేం. సం. ప్రచారకుడు.

రాయచూరుజిల్లాలోని క్షామము

క్షామమువలని దారుణావస్థ

(ఒకవిలేఖరి)

రాయచూరులో క్షామపరిస్థితులను ప్రత్యక్షముగ కనుగొనివచ్చుటకై ఆజిల్లాలోని క్షామప్రాంతములలో తిరుగాడి యి పోయియుండిన "రయ్యతు" పత్రికాధిపతులు యాం. నరసింగరావుగారును, మిస్. పద్మజానాయుడు గారును మాణని లింగసుగూరు, కుష్టగి, గంగావతి మొదలగు గ్రామములను అనేకములను చూచి తిరిగివచ్చినారుకదా, ఆప్రాంతములలో పయిన్న నష్టమునుబట్టి ఆ అవస్థ "రాయచూరు గా"సున్నదని శ్రీయుత నరసింగరావుగారు చెప్పెడికథలవలన ఊహించవలసివచ్చుచున్నది. మాంసము ఆమితిచౌక గానున్నదట; సేరుగకి రెండుపయిసలవంతున అమ్ముచున్నారట. ముగ్గలిలో పశువులు ఒక్కొక్కటి రెండురూపాయలు నాలుగు రూపాయలు యీవిధముగా అమ్మివేయబడుచున్నరట. ఆమల్లకొంత వాన పడినదిగాని, దానివల్ల మిగిలియున్న పయిర్లనుగూడ నష్టపోకలిగినదని వ్యవసాయశాఖవారు తెలుపుచున్నట్టు హైదరాబాదు బులెటిను పత్రిక వ్రాయుచున్నది. జనులు బిడ్డలనుగూడ వదలిపెట్టి దేశాంతరములకు వెళ్ళిపోవుచున్నట్లు తెలియుచున్నదని కూడ ఆపత్రిక వ్రాయుచున్నది. కొప్పల్ మొదలగు తాలూకాలలోని గ్రామములలో పల్లెజనులు ఒకపూటమాత్రమే అన్నం తినుచున్నారట.

శ్రీయుత నరసింగరావుగారు తాము ప్రత్యక్షముగ జూచివచ్చినదానినంతయు వివరముగ ఒకనివేదిక వ్రాసి ప్రభుత్వమువారికి పంపదలంచినట్లును తెలియుచున్నది.

ఈ సంవత్సర ప్రభుత్వము నాయరాయచూరు క్షామప్రాంతములలో పయిన్నపోయినవారికి కూలిపనులను కల్పించుటకై ఒకరోడ్డుకే యుటకు ప్రారంభించియున్న సంగతి తెలిసినదేకదా. దానివలనరయితులకు యెక్కువ ప్రయోజనము కలుగుటలేదని తెలియుచున్నది. ముఖ్యకారణమేమన, పల్లెలోని కులసంప్రదాయవృత్తులను రాళ్లుకొట్టుటవంటి పనులకు రయితులకు అనుభవములేదుకదా! అందువల్ల యీపనులకు రయితులు అక్కరలేరనీ సుత్తెనాడు పనులు చేయలేకపోవుచున్నారట! పని సరిగా చేయజాలనివారికి తినుటకు కూలి దొరకుట దుర్లభమేకదా!

హైదరాబాదు లిబరలుఅసోసియేషను తరఫున శ్రీమతి పద్మజాదేవియున్నగువారు రాయచూరుజిల్లాలోని క్షామప్రాంతములను చూడబోయినట్లే అధికారులపక్షమున తాత్కాలిక భూమ్యాదాయశాఖాకార్యదర్శులగు ఫరూహాబాదు ఆకొండెంటుఇనరలు గారును, సుంకపురాభివృద్ధులగు నవాబు మసుంయార్జంగుబహాదర్ గారును రాయచూరుజిల్లా అవ్వల్ తాలూకాదారుతో క్షామప్రాంతములలో సంచారము చేయబోయిరనియు వారుఆ ప్రాంత గ్రామములను చూచి అక్కడివారియొక్క ఆర్థికపరిస్థితులనువిచారించి కనుగొనిరనియు, ఆపరిస్థితులన్నిటిని గూర్చి వారుత్వరలోనివేదికను ప్రభుత్వమువారికి సమర్పించెదరనియు తెలియుచున్నది.

విద్యాశాఖకు సహాయుడు

హైదరాబాదు (దక్కను), ౨౩_౪_౧౩౪౪:—

మౌల్వీసయ్యద్ హబీబుల్లాసాహెబ్ గారు దక్షిణ హైదరాబాదులో సుప్రసిద్ధులగు వకీళ్లు ఆయియున్నారు. వీరు చిన్నతనవిద్యాభిలాషులై యూరపునకు పోయి యుండి స్కాట్లాండులో ఎం. ఏ. డి. లిట్ డిగ్రీని స్వీకరించి పి. టి. జి. యం. డిప్లొమానుసంపాదించి తిరిగివచ్చినారు. వీరు యిప్పుడు విద్యాశాఖవారికి సహాయముగాపనిచేయుచున్నారని తెలియుచున్నది.

స్థానిక వార్తలు

కీ॥ శే॥ నవాబు వలియుద్దౌలాగారు

హైదరాబాదు ఫిబ్రవరి ౨౫:—

నిజాం ప్రభుత్వసభయొక్క ముఖ్యసభ్యులును, పాయిగా అమీరులలో గొప్పవారునునగు నవాబు వలియుద్దౌలాబహదురుగారు మదీనాయందు ౨౩ వ తేది సాయంత్రము ౫ గం. ల సమయమున కీర్తిశేషులైరి. నవాబుగారి మరణవార్త ప్రభుత్వ సభాసభ్యులకు, కీర్తిశేషుల సమీపబంధువర్గమునకు చెందినవారునగు నవాబు లత్ఫుద్దౌలా బహదురుగారికి వచ్చినయొక్క తంతివార్త వలన హైదరాబాదు నగరమున ప్రబలెను. వీరిమరణవార్తను మ. ఘ. వ. శ్రీనిజాంప్రభువుగారికి విన్నవించుకొనగా తమవిచారమును వెలిబుచ్చుచు సంబంధశాఖలకు వారు సెలవొసగుట కాజ్ఞప్రసాదించిరి. అందుచేతనే హాయికోర్టు, సెక్రటరియేటు, సైనిక కార్యదర్శులశాఖ, విద్యాశాఖ, టప్పాశాఖ మొదలగువారికి ౧౨ గం. నుండి సెలవొసగబడెను. కీర్తిశేషులు ౫౯ వ సంవత్సరమున మరణించిరి.

జీవితచరిత్ర

నవాబు వలియుద్దౌలాగారు, నవాబుసర్ విఖారుల్ ఉమ్రాగారి పుత్రులు, వీరు ౧౯౦౫ సంవత్సరమున విద్యాభ్యాసమునకై ఇంగ్లాండునకు పంపబడిరి. వీరచట ఎటన్ నందు విద్యాభ్యాసము చేసిరి. వీరు తిరిగివచ్చి పటాలమునందు ఉద్యోగిగా నియమించబడిరి. కాని వీరితండ్రి వీరిని సెరామాస్ సైనికపాఠశాలయందు సైనికవిద్య నభ్యసించుటకై పంపెను. వీరునాల్గు సంవత్సరముల పిదప హైదరాబాదునకురాగా సికింద్రాబాదు సైన్యమునకు కమాండరుగా నియమింపబడిరి. తరువాత హైదరాబాద్ ఇంపీరియల్ సర్వీస్ యొక్క కమాండింగ్ ఆఫీసరుగ నియమింపబడిరి. అప్పటినుండి సైనికశాఖామంత్రులుగను, న్యాయశాఖామంత్రులుగను నియమింపబడిరి. సర్ ఫరీదుమార్జ్ మల్కాగారు ప్రధానామాత్య పదవినుండి విరమించుకొనగా వీరాపదవిపై నియమింపబడి నాలుగు సంవత్సరములవరకు తమయొక్క ఆపదవిని బహుసమర్థతతో నిర్వహించిరి. తరువాత మహారాజా సర్ కృష్ణప్రసాదు బహదరుగారి పదవిపై నియమింపబడగా వీరు సైనిక విద్యాశాఖలకు మంత్రులుగాను; సహాయప్రధానామాత్యులుగనుండిరి. నవాబుగారు సుమారైదువారముల క్రిందట మహమ్మదీయ పుణ్యక్షేత్రములను దర్శించుకొనుటకుగాను, బొంబాయినుండి ఆచటినుండి మదీనాకేగిరి. మదీనానుండి వీరు మక్కాకు వెళ్లదలచిరి గాని దైవవశమున వీరచటనే కీర్తిశేషులైరి.

వీరు విద్యాభిమానులు. వీరు ప్రధానామాత్యులుగనున్నకాలముననే ఉస్మానియా విశ్వవిద్యాలయము స్థాపింపబడెను. వీరు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఛాన్సెలరుగా చాలకాలముండిరి.

నైజాంకాలేజి వార్షికోత్సవము

హైదరాబాదు (దక్కన్) ౨౨-౫-౧౩౪౪:—

పురోద్యానవనములోని టౌన్ హాలులో నైజాంకాలేజి పూర్వవిద్యార్థులు సంవత్సర వార్షికోత్సవ సందర్భములో ౧౯ ఫర్వరీ ౧౩౪౪ సా॥ నాడు విందు గావించియుండిరి. విందులో మేజర్ జనరల్ నాలాసాబ్ నవాబాదాన నవాబు జంజాబహద్దరు కమాండర్ చీఫ్ ఆఫీసర్ అనపీగారు అహ్వానింపబడిరి. టౌన్ హాలు (ఝండాజల్లు) అలంకృతబడియుండెను. దీపములు కాంతివంతముగానుండెను. పక్కనికుర్చీలు, బల్లలు గొప్పవుద్యోగస్థులకొరకై ఏర్పాటుబడియుండెను. గొప్పవారు హాజరైయుండిరి. జనరల్ రెసిడెంట్ బహాదర్, మహారాజా సర్ కృష్ణప్రసాదు బహాదర్, నవాబు లత్ఫుద్దౌలా బహాదర్, నవాబు [illegible] జంగ్ బహాదర్, నవాబు సాలార్ జంగ్ బహాదర్, కర్నల్ సర్ రిచర్డ్ [illegible], న్యాయాధిపతులు, గొప్పఉద్యోగస్థులు యింకాపలువురు [illegible] నగరరక్షకశాఖవారి ఏర్పాటులు గావించుచుండిరి. నిజాంకాలేజీ [illegible] మౌల్వీ [illegible] నిజాం కాలేజియొక్క [illegible] నాపత్యము [illegible] ఇట్టియేర్పాటులను [illegible] [illegible] చూపించిరి.

జిల్లా రివెన్యూ [illegible]

జిల్లా రివెన్యూ [illegible] నాగం గారగు మౌల్వీ [illegible] గారు [illegible] వెళ్లినారని తెలియుచున్నది.

బేగంపేటలో విమానాశ్రయమును గూర్చి ఆలోచనలు

హైదరాబాదు (దక్కన్); ౨౩-౫-౧౩౪౪:—

ఇండియా ప్రభుత్వముయొక్క విమానశాఖ అధ్యక్షులగు యఫ్. టింప్ గారు విమానములో ౨౨ ఫిబ్రవరి తారీఖున ౫ గంటలకు హకీంపేట విమానస్టేషనుకు చేరిరి. వీరి వెంబడి ఇదివరలో ఒకప్పుడు బొంబాయి గవర్నరుగనుండిన లార్డు బ్రాబర్న్ గారుండిరి. వీరుభయులు బేగంపేటలో విమానస్టేషనును చూచిరి. దక్షిణ హైదరాబాద్ విమానస్టేషనుకు అనుకూలముగానున్నదనియే అభిప్రాయించిరి. లార్డు బ్రాబర్న్ గారు ఈ గ్రౌండుచక్కజేయు విషయమున కొన్ని సలహాలిచ్చిరి. వీరుభయులు మధ్యాహ్నభోజనమును నిజాం స్టేటు రైల్వేయేజంట్ గారగు మాపిన్ గారి భవనములో భోజనంచేసి సాయంత్రం బొంబాయి వెళ్లిరి. సైన్య కార్యదర్శి గారగు నవాబు సయ్యద్ యార్ జంగ్ బహాదర్ గారు వీరుభయులతో కలిసిరని తెలియుచున్నది.

దెబ్బలతో ౧౫ యేండ్లబాలిక ప్రాణము పోవుట

హైదరాబాదు (దక్కన్) ౨౫-౫-౧౩౪౪:—

అపరాధపరిశోధక పోలీసుశాఖయొక్క నాయబ్ నాజింసా॥ గారియిజ్లాస్ లో ఈ సమ్మెకుర్ద నర్సయ్య అనునతడు తేది ౧౭ ఫర్వరీ ౧౩౪౪ నాడు అరెస్టుచేయబడెను. దీనిలోవివరములు ఇట్లు తెలియుచున్నవి

కరీంనగర్ జిల్లా కోరట్లతాలూకాలోని [illegible] గ్రామములో [illegible] మాలిపటేలుతమ్ముడు యానంనారాయణయున్నాడు, ఈతనికి వెంకమ్మయున్నకలిసి వీరి యొనిమిది సంవత్సరముపిల్లను కలిసిరక్తముతో కొట్టిరి. ఆదెబ్బలకుతాళలేక ఆదియు ఆ రాత్రి అనుపులవిడిచెనాడినదని సైవర్సయ్యగారు తమునవనిగ్రము ద్వారా తెలియపరచినారు. జగిత్యాల తాలూకాలో పెట్టెపల్లి పోలీసుముంతజిం, మరియు కోరట్లసర్కిల్ ఇన్స్పెక్టర్ గారు తప్తీషుచేసి ఆబాలతులో చాలాక వెళ్లినారనితెలియుచున్నది.

కీ॥ శే॥ తామీరాత్ యగ్జామినర్

తామీరాత్ యగ్జామినర్ అను మౌల్వీ లియాఖత్ ఉల్లా సా॥ గారితండ్రియగు మౌల్వీ గులాం మహమ్మద్ ఖాన్ సా॥ గారు దీర్ఘరోగముకల్ల బాధపడియుండిరి. ౨౦ ఫర్వరీ ౧౩౪౪ నాడు కీర్తిశేషులైరని తెలియుచున్నది.

హైదరాబాదు నగరపోలీసులు

పూర్వప్రసిద్ధిసురాజావల్ల ప్రశంస
జనరల్ మిస్టర్ డి. జె. మెకంజీ, రెసిడెంట్ బహా

దర్ హైదరాబాదు హైదరాబాదు ప్రభుత్వమునకు వారి యిట్లు తెలియచేయుచున్నారు "పూర్వప్రసిద్ధిసురాజా గారు మహాఘనత వహించిన శ్రీనిజాం ప్రభువుగారు తమజన్మదినోత్సవ సందర్భమునకై గావించిన ఏర్పాటులనుగురించి బహుసంతోషము వెలిబుచ్చుచు శ్రీనిజాంప్రభువుగారి సముఖమున తెలియజేయుటకును ముఖ్యముగానున్నగరరక్షకశాఖవారి ఏర్పాటులు మిక్కిలిచాకచక్యము గావేయబడినవని నిజాంప్రభువారికి తెలుపవలెననియు నన్ను కోరినారు."

ఉద్యోగ విషయములు

మహాఘనతవహించిన శ్రీనిజాంప్రభువుగారి ఫర్మాసుచే ఫత్తు హైదరాబాదు యింపీరియల్ సర్వీస్ యనుపేరుమార్చి "నిజాం స్ ఓన్ ఫత్తు హైదరాబాదు యింపీరియల్ సర్వీస్ లాన్సర్స్" అని క్రొత్తపేరు నిర్ణయించినారని తెలియుచున్నది.

సదర్ మహాసభపర్కార్ అలీ మదద్గారగు మౌల్వీ మహమ్మదులతీఫ్ మసీద్ గారి ఉద్యోగపరిమితి పూర్తి అయినందున అర్థశాఖవారి అజమాయిషీ కొరకుగా ఫర్వర్దీ ౧౩౪౪ నుండి ఒకసంవత్సరము ఉద్యోగపరిమితి హెచ్చింపబడినదని తెలియుచున్నది.

నిజాం ప్రభువుగారి ఫర్మాను

మ. ఘ. వ. ప్రభువుగారి ఫర్మానుచే ప్రభుత్వ వైద్యపశువులచికిత్సాలయము అధికారియగు మేజర్ షంషేర్ మీర్జా గారిని ప్రభుత్వపశుచికిత్సాశాఖ పెద్దగా నెమింపబడవలెనని మార్చినారని తెలియుచున్నది.

అసిస్టెంటు వెటరినరీ సర్జనుకు సైకిలు

హైదరాబాదు (దక్కన్) ౨౪-౫-౧౩౪౪

మహారాజా కృష్ణప్రసాద్ బహద్దర్, బాబెహుకూమత్ సదరెఆజం పర్కార్ ఆలీగారి నిషాన్ ౨౪౭ తేది సంబహమన్ ౧౩౪౪ దఫా ౪౭౦౧ ననుసరించి ప్రకారము పశుచికిత్సశాఖలో అసిస్టెంటు వెటరినరీసర్జన్ గారికి సైకిలుకై ౫ రూపాయలు అలవెన్సు మంజూరాయెనని తెలియుచున్నది.

యువరాణిచే బహుమతుల పంపకము

హైదరాబాదు (దక్కన్) ౨౪-౫-౧౩౪౪

నగరరక్షకశాఖవారి ఆటలపోటీలు ౧౯౩౫ మార్చి ౧౨ తేదినాడు పెట్లాబుర్జ్ గ్రౌండులో ౬ గం. ౩౦ ని. లకు జరుగను. ఇందులో యువరాణిగారగు షెహజాదా దుర్రెషెహవార్ బేగం సాహెబాగారు బహుమతులు పంచియివ్వగలరని తెలియుచున్నది.

హంతకుని బహిరంగ బెదిరింపు

పోలీసులకు ముందుగా తెల్పబడుట

సరస్వతి బాయి విత౦తువగుట

మహారాజా సర్ కిషన్‌ప్రసాదుబహదర్ గారికి మొఱ

వైదికఆదర్శపత్రిక యొక్క ౧౪ ఫర్వర్డి ౧౩౪౮ వ నాటి సంచికలో ఒకదరఖాస్తు ఈదిగువనుదహరింపబడుచున్నది. ఇది మహారాజా సర్ కిషన్‌ప్రసాద్ బహదర్ గారికీయబడినది:—

"శ్రీబహాదుర్ సర్ మహారాజా క్రిషన్‌ప్రసాదుగారి సన్నిధికి:—

చాగూరుక్షేత్రములో లక్ష్మిబాయి గారను స్త్రీలు తమభర్తలయొక్క నేరమునకు మించి శిక్షనుంచినదని తెలియవలసినదిగా కోరిరట. ఈనేరస్తులు నాభర్తయగు రంగనాధరావును, మరియు ఒకనౌకరుయైన సంతోషురావు, మేమునివసించు గృహములో హత్యగావించియుండుట మహాక్రూరమునగా హురకు చాల్పి చంపివేసిరి. క్రిందికోర్టులు మొదలుకొని జుడిషియల్ కమిటీవరకున్న అన్నికోర్టులును ఉన్నశిక్షను విధించెను. ఇటువంటి నేరస్తులమీద దయదలచివదలిపెట్టినయెడల, నేను మరియుతండ్రిలేనిపిల్లలు బ్రతుకుటకు వీలుండనేరదు. నాభర్తయొక్క దుస్థితి యీప్రకారముగానేఅయినది. ఆనేరస్తులు నాభర్తయొక్క పరమశత్రువులు. వారు బహిరంగముగా [Public] చంపుతామనిబెదిరించిరి ఈసమాచారం పోలీసులకు తెలియచేయబడెను. కాని వారు యెట్టిజాగ్రత్తను గాని పుచ్చుకొనలేదు. అందువల్ల నాభర్త చనిపోయె. నాకొమారు దిక్కులేనివారైరి. నేరస్తుల భార్యపిల్లలు అప్పుడప్పుడు జేలుకువెళ్లి వారిని చూచవచ్చునట.

ఓ ప్రభూ,

నాకొడుకులకు తండ్రియెక్కడ గానవచ్చును! నేను నాభర్తయెట్లు చూతును, నాభర్త చనిపోవుట నాకు స్వప్నమువలె తోచుచున్నది. గాని దిక్కులేనిపిల్లలకొరకు జీవించియున్నాను. నాకుఒకమరదియున్నాడు అతనుకూడ నాభర్తయున్నట్లే నన్ను మూరము గావించుచున్నాడు.

ఓ నిగవంతుడా!

ఈనేరస్తులమీద దయజూపవదలచినయెడల నా ప్రాణము పోయినట్లే నేనే మాపుగాక? అప్పుడుముందుచెనుసంగతి చూడవలెను.

దరఖాస్తుగుజారు
సరస్వతిబాయి, జవుజే రంగనాధరావు,
సాకిన చాగూరు. తాలూకా అహమదాపూరు,
జిల్లా బీదరు."

బాలికల ఉన్నతపాఠశాల

వార్తావళి

కవికుమారుని ఆగమనము

గతశుక్రవారమునాడు పగలు ౧౨ గంటలకు శ్రీయుత పాములూరు నాగభూషణరావుగారు పాఠశాలను వసతిగృహమును దర్శించిరి. తరగతులన్నియు తిరిగిచూచి పాఠశాల వృద్ధిమార్గమున్ముఖముననున్నదని అభిప్రాయమును తెలిపిచ్చిరి. మాతృభారతసంచికలను చిత్తగించి సంతృప్తిని వెల్లడించిరి. బాలికలు, ఉపాధ్యాయవర్గముతో కూడుకొనిన తెలియందుపుష్పమాలాలంకృతులుగానొనర్పబడిరి. ఆటుతరువాత కొన్నిపద్యములను, పాటలనుజదివి ఆనందింపజేసిరి.

జేతవోలు రాజాగారికి పుత్రసంతానము

శ్రీమతి మాడపాటి మాణిక్యమ్మగారి అధ్యక్షతక్రింద బాలికల సంఘము ప్రత్యేకసభయందు శ్రీరాజాగారి నభినందించుచు వారికగలిగిన పుత్రసంతానమునకు బాలికలు సంతోషమును ప్రకటించి వారికాయురారోగ్య ఐశ్వర్యములను ప్రసాదించుగాకయని ఈశ్వరునిప్రార్థించిరి ఈతీర్మానమును శ్రీరాజాగారికందజేయుటకు అధ్యక్షురాలి కధికారమీయబడెను. శ్రీలక్ష్మిబాయిగారు తీర్మానమును ఉపపాదించిరి, కమలాపతిబాయిగారు బలపరచిరి.

పానుగంటి లక్ష్మీనరసింహారావుగారికి సన్మానము

సుప్రసిద్ధ కవివిమర్శకులును, బహుగ్రంధ రచయితలును, సరస్వతీదేవిని శ్రద్ధతో నవనవాలంకరములతో నలంకరించినవారునగు శ్రీపానుగంటి లక్ష్మీనరసింహారావుగారు పాఠశాలకు విచ్చేసితమ ఆనందమును ప్రకటించిరి. ఇందిర, భారతి, అమృతాబాయి గార్లు స్వరచితమగు ప్రశంసాపద్యములను జదివిరి. మాతృభారతిలోని లంబోదరశాస్త్రిగారి ఉపన్యాసము వినిపింపబడెను. కవిగారినిగురించి శ్రీశేషయ్యగారిచే రచింపబడినపద్యములు రామమూర్తి పంతులుగారిచేజదువబడెను. శ్రీలక్ష్మీబాయిగారు బాలికలసంఘచరిత్రను నివేదించిరి. ప్రధానోపాధ్యాయులవారు పాఠశాలచరిత్రను తెలిపిరి. సంగళగీతముతో సభముగిసెను. శ్రీపానుగంటి లక్ష్మీనరసింహారావుగారు బాలికలవిద్యాభివృద్ధికి, పాఠశాలచేయుచున్న భాషాసేవకు, సాక్షియను కరణ్యప్రయుక్తమునకు తమసంతోషమును తెలిపిచ్చిరి.

కృతజ్ఞత సూచనానంతరము కవిగారుసహితము బాలికలందరు భజనగావించిరి.

విరాళము

శ్రీమతి కల్యాణంబు సరస్వతిబాయిగారు తమమేనత్తయగు దేవమ్మగారిపేర ౫౦ రూపాయిలవిరాళమును దయచేసిరి. వీరికి పాఠశాలవారు కృతజ్ఞతను సూచించుచున్నారు.

ఆంధ్రదక్షస్వ్యారెమ్సకంపెనీ ప్రతినిధులగు శ్రీయుత గాడెపల్లి జగన్నాథరావుగారు ఖమ్మంకొన్ఫరెన్సులో వాగ్దత్తమొనర్చిన ౧౦౦ రూపాయిలు శ్రద్ధాచెల్లించి పాఠశాలవారి కృతజ్ఞతకుపాత్రులైరి.

ప్రథమ చికిత్స తరగతి

డాక్టరు జోసెఫ్ ఇస్మాయిల్ గారి అధ్యాపకత్వమున ఈతరగతి శుక్రవారమునాటినుండి ఆరంభమైనది. సుమారు ౩౦మంది తరగతిలోచేరినారు. డాక్టరుగారు అనుభవజ్ఞులు. ఆంధ్రభాషయందు వైద్యమునుగురించి చక్కనిఉపన్యాసము నియ్యగలసమర్థులు. ప్రతిశుక్రవారము సాయంకాలము ౩గం టలనుండి ఒకగంటవరకు సుబోధకముగ నీయుపన్యాసములు తత్సంబంధమైన పరికరముల ప్రదర్శనముతో జరుగును.

నగర అంటువ్యాధుల నివేదిక

ప్లేగు

౧౩ఫర్వరి ౧౯౩౯తో ముగియువారములో దక్షిణ హైదరాబాదునగరము పరిసరములలోకలిసి ౫౫మందికి ప్లేగు తగిలెను; ౨౨మంది మరణించిరి. దీనికిముందువారములో నగరములో ౪౫మందికిని, పరిసరగ్రామములలో ౨౫మందికిని ప్లేగుతగిలెను ఇంతవరకే యితరపోట్లయొక్కడనో ప్లేగు తగిలినవారు చికిత్సకైవచ్చిరికాని వారిలోయిద్దరుచచ్చిరి నగరములో ౨౭మందియు పరిసరగ్రామములలో యిరువురుగ ప్లేగువల్లమరణించిరి. ఈప్రకారముగా ప్లేగు అకస్మాత్తుగా హెచ్చుటకుకారణము జనవరితుదివరకు ఈసామలోవలె తీవ్రస్థితియేర్పడి మొదటయింద్లుకాళీచేసినవారిని తిరిగిప్లేగు తగిలినస్థలములకు బంపుటయే.

ఈవారములో ప్లేగుఎలుకలు ౨౨యిండ్లనుండి పట్టుకొనబడెను. దీనికిపూర్వవారములోకూడ ౨౨యిండ్లనుండియే ప్లేగుయెలుకలుపట్టుకొనబడెను. ప్రతిసందర్భములోను ఆయెలుకలుచిక్కినయిండ్లు ఫినైలుతో కడుగబడి గంధకపుపొగవేయబడెను.

ఎలుకలను ఎఱలతోను బోనులతోనుపట్టుకొనిచంపుట జరుగుచున్నది. ఎలుకలబొందలకు గంధకపుపొగవేయబడి పూడ్చివేయబడుచున్నవి.

ఈవారములో ౪౫౫ ప్లేగుటీకాలును. పూర్వవారములో ౨౪౫౪.

మసూచకము (?) తెలుపుడు వెన్నెముకజ్వరము

యీవారములలోను గతవారములోనవరకే మెదడువెన్నెముకజ్వరముతగిలినవారను ఒకరు సర్కారు విసోలేషన్ ఆస్పత్రిలో చేర్పబడిరి యీరెండువారములలో ఒక్కొక్కరు చాని పూర్వపూర్వవారములలో మెదడు వెన్నెముకజ్వరము కలిగినవారని చెప్పబడినవారొక్కరు మరణించిరి,

స్ఫోటకము

యీవారములో ముగ్గురును, పూర్వవారములో ముగ్గురును స్ఫోటకముతగిలినవారు విసోలేషన ఆసుపత్రిలో చేర్పబడిరి.

కలరా

కలరా తగిలినవారెవ్వరు విసోలేషన్ ఆసుపత్రిలో చేర్పబడలేదు.

మట్టివాడ గ్రంధాలయము

(విలేఖరి)

గ్రంథాలయముపుట్టి ౧౫ యేండ్లైనది. దీనికి నూతన భవననిర్మాణము అవసరమునితలంచబడి యిప్పుడుఅందులకు ప్లానుచేయబడి మొన్న ఫర్వర్డి ౧౫వ తేదివాడు మహూర్తముజరిగినది. భవననిర్మాణమునకు సుమారు ౧౨ వేల ౧౧౦౦లకు ఖర్చుఆగునని యెంచబడుచున్నది. ఒక సంవత్సరకాలములో పూర్తియగునని తలంచవా దీనిప్లాను వేసినవారు రాజరాజనరేంద్రగ్రంథాలయమునకు ప్లాను వేసినవారే.

ఉద్యోగ విషయములు

శిరస్తేదారు మీరాత్ పబ్లియుంటనిస గారను నట్ రాజా అయ్యరుగారికి అయిదునెలలభాసు సెలవు మంజూరీఅయినది. శెలవమునూనిమునగా నేయిచ్చిరి. వీ ఫుద్యోగిరములయాగ్రకొరక్కెకాళ్లగలరని సెలవుగడిచినతరువాత వచ్చి పీకుఉపకారవేతనముపైతమపదవినుండి విముక్తికాగలరని తెలియుచున్నది.

రామచంద్రజీపై నిషేధము మార్చుడు

లేనిచో చెడ్డపరిస్థితు లుదయించును

పండిత నారాయణస్వామిజీ ప్రకటన

ఇంటర్నేషనల్ ఆర్యలీగు ప్రధానులగు మహాత్మా నారాయణస్వామిజీ ఈదిగువప్రకారము పత్రికలకు పంపియున్నారు:—

"ఆర్యమత పండితులగు పండితు రామచంద్రజీ నాలుగుఅయిదుసంవత్సరములనుంచి హైదరాబాదు హంతిములో వైదికధర్మమును ఇతరమతములకంటె బలమైన ఉదాహరణములుయిచ్చుచుప్రచారముచేయుచుండిరి వారు యెట్టిమతముయొక్కమనస్సునొప్పించక వారిమతములను తగుగౌరవములతో చూచి తమమతములోనుండిన మంచిగుణములను మాత్రముచెడివారు కొబట్టి వీరిని అన్ని మతములు బహుగౌరవముగా చూచుచుండిరి. ప్రజలనుండి యెట్టిఫిర్యాదులు లేవు. కానీ దురదృష్టమువలన పండితుజీపాదమతసంబంధమైన నేరముపోలీసుపోలీసుచాలతులో మోకద్దమాపెట్టిరి దీనిమీద పండితుజీస్పెషల్ ట్రిబ్యూనల్ పెట్టబడెను యీసందర్భమున కోర్టువారు కాని విచారింపక హైదరాబాదు రియాసతులో రాకుండ నిషేధము సర్కారువారుయేర్పరచిరి పండితుజీ ఇట్టి నిషేధపుచట్టము, తనప్రసిద్ధమైనపదవికి కళంకమని చెప్పియున్నారు.

ఈనిషేధమును తీసివేయని యెడల ప్రజలలో అసంతృప్తి కలిగి కొన్నిచెడ్డపరిస్థితులు యేర్పడవచ్చునని తలచుచున్నారు." కాబట్టి నిజాము సర్కారువారి తరఫునుంచి ఇవ్వబడిననిషేధపుహుకుం పునర్విమర్శచేయగలందులకు మరొకపరియాయము ప్రార్థించుచున్నారు.

(వైదికఆదర్శపత్రిక ౧౪ ఫర్వర్డి)

ఉదయగిరి ఆర్యసమాజ వార్షికోత్సవము

ఉదయగిరి ఆర్యసమాజవార్షికోత్సవము ౨౯ వ ఫర్వర్డిమొదలుకొని మొదటితర్ది దేహాస్థావరకు జరుపబడును. పుత్తరహిందూస్థానమునుంచి, భజనచేయువారు పెద్దపండితులు రాగలరు.

విలేఖకులకు

"విరాసతు, మరియు జమాబందీ గురించి వరంగల్ వఠేలు పట్వారీలకు గల్గు అష్టకష్టములు" అను శీర్షికగల వ్యాసమును వ్రాసినవారు పేరును, అడ్రసును ఆకాగితముపై తెలియజేయలేదు. యిప్పుడైనను ప్రత్యేకముగా తెలియజేసి సదరు వ్యాసము తానే వ్రాసినట్లు ఒప్పుకొన్న చో ఆవ్యాసము ప్రకటింపబడును.

గోలకొండ పత్రిక

శ్రీభావనామ సంవత్సర మాఘ బ ౧౦

గురువారము

మసీదు గస్తీ

ఇటీవలనే మసీదులచుట్టు ౧౦౦ అడుగుల దూరములో నేవిధమగు బాజాభజంత్రీలు మున్నగు ధ్వనులు కావింపకూడదని యొక శాసనము మన ప్రభుత్వమువారు కావించినారు. ఈ గస్తీ వివరములు ప్రజలలో కొన్ని చిక్కులను కలిగించునని మేము ఊహించుచున్నాము. ఈ గస్తీని అంగీకరించినవారిలో ఇద్దరు హిందువులు, రాజాబహద్దరు వేంకటరామారెడ్డిగారు, గిరిరావుగారును ఉన్నారు. కావున హిందువులకుగూడ ఆక్షేపణము లేదుకదా యని యనవచ్చును. కాని మేము నిరూపింపబోవున దేమన ముసల్మానులకు తమ నమాజువిషయములో నాక్షేపించరించుకొనినను హిందువులకాక్షేపము లేదు. కాని హిందువులకును, క్రైస్తవ, సిక్కు మతస్థులకును ఇబ్బంది యుండకూడదు.

గస్తీ నియమములేవన:—

(౧) మసీదుకు చుట్టు ౧౦౦అడుగులు, అనగా 33 గజముల ౧ అడుగు దూరము [అనగా 30 బారల దూరమనుడు] లోపల బాజాధ్వనులుకూడదు. ఇది ఎల్లకాలము వర్తించును.

(౨) ఈ ఆవరణములోపలి యిండ్లలో నమాజు కాలములో మాత్రము బాజాకూడదట. నమాజువేళలెప్పుడో అవినిర్ణయింపబడినవి.

ఫజరు నమాజు:	సూర్యోదయాత్పూర్వము			౧ గంట
జొహర్	౧	నుండి ౨	వరకు	౧ గంట
అస్సర్	౫	,, ౫½	,,	½ గంట
మగ్రిబ్	అస్తమయమునుండి			½ గంట
ఇషా	౮	నుండి ౯	వరకు	౧ గంట

మొత్తము ౪ గం.

అనగా ౧౨ గంటలలో ౪ గంటలు వర్జ్యము. మిగత ౮ గంటలుకూడను అనియర్థము.

(3) పై రెంటికి సంబంధించిన విషయములలో బాజాలేకాక "జయజయ" ధ్వనులు, చప్పట్లు, బుద్ధిపూర్వకమగు అల్లరి నిషిద్ధములు.

(౪) పైనియమోల్లంఘనమునకు ౧ నెలజైలు, రు ౨౦౦ జుర్మానా. ఇదిపోలీసు [దస్తందాజీ] నేరము.

ఇవిచాల యిబ్బందికలిగించు వరకులే. ఏలన, మసీదులనేకతావుల ఇండ్లప్రక్కననేయున్నవి. కావున అట్టిమసీదుల ప్రక్కనుండు ఇండ్లవారు భజనచేసికొనుట సంభవింపదు. ఏలన జయజయ అనకూడదు, తాళముకూడదు. తుదకు చప్పట్లుకూడదు. "అల్లరి" కూడదు. అల్లరి రెండు విధములుగా నున్నట్లున్నది. బుద్ధిపూర్వకమైన అల్లరి, బుద్ధితోగూడని అల్లరి. బుద్ధిపూర్వకముగా అల్లరిచేసినను సరివడనివారు వారిపై నేరము మోపవచ్చును. లేదా అల్లరియే లేకున్నను లేక పిల్లలుచాలమందిగల యింటిలో తల్లులు కొట్టుటచే నందరుఏడ్చిన అదియల్లరికావచ్చును. ఇదంతయునెట్లు నిర్ణయమగును. మరియు గ్రామఫోనుపెట్టుకొనుట, హార్మోనియము వాయించుట లేక పాటకచ్చేరి చేసుకొనుట అల్లరిక్రిందవచ్చునో లేదో నెవరు నిర్ణయింతురు.

మరియు జయజయధ్వనులు హిందువులే చేయువారు. పార్సీలు చేయరు. క్రైస్తవులు చేయరు. క్రైస్తవులు తమమత ధ్వనులు చేయవచ్చునా? సిక్కులు సత్ శ్రీ అకాల్ అను ధ్వనులుచేయవచ్చునా! పార్సీలు బౌద్ధులు తమమత ధ్వనులుచేయవచ్చునా? లేకహిందువులే జయజయధ్వనులు మానుకొని హరహరధ్వనులో మరియే యితరధ్వనులో చేయవచ్చునా?

ఈనియమముల ఉల్లంఘనమునకు శిక్ష చాల ఘోరముగానున్నది. పోలీసువారు పట్టుకొని చాలాన్ చేయునంతటి నేరమైన నిక చెప్పవలసినదేమున్నది. పోలీసువారి చేతులలో పడినమనిషి యెట్లుండునో యూహింపుడు. ఇన్ని యిబ్బందులు పెట్టుగస్తీకన్న ఒక్కటే సులభోపాయము మాకు గోచరించుచున్నది. ప్రతిమసీదు చుట్టును ౧౦౦ అడుగులలోపలియిండ్లను కొని కూలగొట్టిన ఎవ్వరికి యిబ్బందులుండవు. మరియు మసీదులుండని బాజారులు సాధారణముగా నుండవు. కావున బాజాలేమతస్థులైనను బాజారులో వాయించకూడదని శాసించుటమేలు. ఇట్లుచేసిన హిందూ ముసల్మానుల సంఘర్షణలకు అవకాశమే యుండదు. బ్రిటిషిండియాలో యీ మసీదులవద్ది బాజాల మూలముననే ప్రతిసంవత్సరము అనేకశిరస్సులు భగ్నములగుచున్నవి.

ఈనియమములు హిందూస్థానములోమాత్రమే కనబడుచున్నవి. తుర్కీలో మసీదులలో సంగీతము ఉండవచ్చునని నిశ్చయించినారు. బజారులలో ఏవేళలందైనను బాజాలు వాయించువిషయమున ఆటంకములులేవు.

మరియు నింకొక ముఖ్యవిషయము గమనింపదగినది, బాజాలు. చప్పట్లు, జయజయలు, బుద్ధిపూర్వకమగు అల్లరి అనుధ్వనులు తదేకధ్యానముతో భగవంతునిపూజించు ముసల్మాను సోదరుల ధ్యానముతో భంగమొనరించి, వారికి తీరని నష్టముకలిగించునని యుద్దేశించి యిట్టినిరోధకశాసనము చేసియుందురు. కాని బ్రిటిషిండియాలో కొందరు ముఖ్యమైన ముసల్మాను నాయకప్రముఖులు, మతపుపెద్దలు ఇట్టిధ్వనులవలన ఆటంకము నిజముగా కలుగదని సెలవిచ్చినారు పెద్దపెద్దనగరములలో రోడ్డుఅంచుననే మసీదులున్నవి. ఆమసీదులముందే గణగణమ్రోగించుచు ట్రాంబండ్లు పోవుచుండును. పెద్దపెద్దచప్పుడుచేయు మోటార్లు, బగ్గీలు, జట్కాలు పోవుచుండును. ఇట్టివన్నియు నమాజుకు భంగకారులుకాని యప్పుడు అరచేతిచప్పట్లు, జయజయలు, బుద్ధిపూర్వకమైన అల్లరుమాత్రమే భంగకారులగునా?

౨౨ సెప్టెంబరు ౧౯౩౨ లో రత్నగిరిలోని "కాజీఅలీ, కాజీకరీం బనాం భాగ్యవిశ్రాం" అను కేసులో నిట్టిప్రశ్న యేకలిగెను. కాజీఅలీ వగైరాలకు బాజాలవల్ల నమాజునకాటంకము కలిగెనని కేసుపెట్టబడెను. ఆసందర్భములో నీక్రింది కేసులుదాహరించుచు కోర్టువారు తీర్మానము చెప్పిరి.

ఐ. యల్. ఆర్. ౨ బొంబాయి ౪౫౭.

౧౮ బొంబాయి ౬౯౩.

ఐ. ఎల్. ఆర్. ౪౭ పు. ౧౫౧.

,, ౬౩ ౧౪౮౪—౪౯౦

,, ౫౩ మద్రాసు ౭౬౧,౮౩౬

ఈకేసులో నీప్రకారము తీర్మానము కావింపబడెను:

"The processionists have an inherent right to take their procesion with music by the public road and to pass the mosque in suit . . . . There is no personal loss or injury to the plaintiff but it is a nuisance which they have to put up with for having their mosque on the public road."

దీనియర్థమిది:—

"బహిరంగవీధిలో మేళతాళాది వాద్యసంగీతముతోటి ఊరేగింపును తీసికొనిపోవుటకును అట్టివీధిలో మసీదుముందుకూడ ఉత్సవముతో పోవుటకును ఊరేగింపు చేయువారికి సహజమైన హక్కుగలదు.............వాదికిఅందువల్ల శరీరమునకు కలుగు నష్టముగాని బాధగానిలేదు. కాని అదియొక చీదరగ నుండవచ్చును. అయితే తమమసీదులను బహిరంగరోడ్డుపై కట్టించుకొన్నందుకు వారు ఆచీదరకు ఓర్చుకొనవలసియుండును"

పైతీర్పునుజూచిన ఇట్టిగస్తీలను చేయుట వాటినుల్లంఘించినవారిని పోలీసులకు పట్టించుట, జైలుకుపంపుట కఠినచర్యగా పరిణమించును.

మరియు బాజాలువాయించువారు కూలివారు. వారిని నియోగించువారు వేరు. ఈనియమముల నుల్లంఘించునది బాజాలువాయించు మంగలివారా (నాయీబ్రాహ్మలా) లేక వారినేర్పాటుచేసినవారా, లేక యిరువురా, లేక యిరువురితోపాటిగా ఊరేగింపులోచేరినవారా? పోలీసువారెవ్వరిని పట్టవలెను. విశదముగా యీగస్తీలో తెలుపలేదు.

సాధారణముగా బాజాలువాయించువారికి గస్తీలేమి తెలియును? తెలిసినను సరిగా ౧౦౦అడుగులు ఇక్కడినుండి మొదలగునని అందరికి గుర్తులేనంతవరకు కొలుచుకొనుటెట్లు! ఒకవేళ నేరస్థులపట్టుకొనినతర్వాత కొలిచిచూచిన ౯౯ అడుగులదూరమున నేరముజరిగినదనినిజమైన శిక్ష పొందవలసినదేకదా! మరి నమాజెప్పుడు సరిగా యిదేఅని ప్రతివాడు తెలుసుకొనుటకు గడియారములుకొనుటకుశక్తి ఉండవలెనుకదా? ఒకటిరెండు నిముషములు వ్యత్యాసమయిన పోలీసులువచ్చి పట్టుకొందురుగదా?

కావున ఈగస్తీవలన చాల యిబ్బందులు కలవు.హిందూ, క్రైస్తవ,సిక్కులును ఇంచుమించు నమాజుకాలములందే తమతమపూజలు కావించుకొందురు. హిందువులు ౫ మారులు కాకున్నను త్రికాలసంధ్యావందనము, దేవాలయపూజలు, ఇండ్లలోభజనలుచేసి కొనుచుందురు. ఒక మతమునకు పూజలోధ్వనికూడదు. ఒకమతమునకుకావలెను. రెంటినిసమన్వయించుటెట్లు! ప్రభుత్వమువారు అనుగ్రహించి మరొకతూరిపర్యాలోచనచేసి ఉభయమతస్థులకునుఇబ్బందులుకాని, తగివులుకాని మనస్తాపములుగాని లేకుండునట్లు శాసనములుకావింతురని మనవిచేయుచున్నాము.

శర్ధావిధానముచే హిందూవిద్యకు కలిగిన నిరుత్సాహము

హిందువుల ప్రారంభ విద్యకు ప్రత్యేక సౌకర్యము లవసరము

హిందూప్రజల స్థాయిసంఘము నివేదిక

ఈమధ్య మ. ఘ. వ. నిజాం ప్రభుత్వము వారు యీరాష్ట్రమందలి విద్యావిధానమును సంస్కరించు విషయమై ఆలోచించుటకుగాను ఒక కమిటీని యేర్పరచిన సంగతియు, ఆకమిటీ పక్షమున విద్యాశాఖయొక్క అధ్యక్షులును, కమిటీయొక్క కార్యదర్శియునగు విద్యాఫజల్ మహమ్మద్‌ఖాను గారును వుస్మానియా విశ్వవిద్యాలయముయొక్క ప్రొఫెసర్ శాస్త్రిల దను మొఱంజీగారును ప్రతి శోధకులనుండియు, విద్యాసంస్థల ప్రతినిధులనుండియు, యితరసుప్రసిద్ధ ప్రజాహిత సంస్థల ప్రతినిధులనుండియు సంస్కరణవిషయమై వారివారి యభిప్రాయము లను కనుగొనుచున్న సంగతియు అందరికిని తెలిసినదే. ఇప్పుడు హైదరాబాదు హిందువుల స్థాయిసంఘముయొక్క సభానాయకులు శ్రీ కిష్టయ్య, అను కౌశిశాస్త్రుల్లు వెంకట్రావు గారు గత గురువారము అనగా జనవరి ౧౮వ తేదీని ఆరువిద్యావిధాన సంస్కరణకు సమర్పింపబడిన స్థాయిసంఘముయొక్క అభిప్రాయమును తెలియజేయుటకు ఒక దీర్ఘ నివేదికను విద్యాశాఖాధ్యక్షులవారికి సమర్పించుకొనినారు. ఆ నివేదిక యీక్రింద సంక్షిప్తముగా పొందుపరచుచున్నాము:

ప్రజల ప్రతినిధులుపున్న

హైదరాబాదు సంస్థానములో విప్రుల ఆచారములో నుండు విద్యావిధానమును సంస్కరించుటకై ఏడుగురు అధికారులు సభ్యులుగాగల ఒక కమిటీని మ. ఘ. వ. నిజాం ప్రభుత్వము వారు యేర్పాటుచేయుట గొప్పసంతోషకరమగు విషయము. అయితే ప్రజలలోనుండి ముఖ్యముగా హిందువులలో అధిక సంఖ్యాకులనుండి కొందరు యీ కమిటీలో సభ్యులుగా నియోగింపబడియుండినచో యింకను యెక్కువ సంతృప్తి గలిగియుండెడిది. ఈ సందర్భమున హైదరాబాదు హిందూప్రజల స్థాయిసంఘము వారుకూడా తమ అభిప్రాయమును ముఖ్యముగా హిందువుల విద్యాప్రగతిని దృష్టియందుంచుకొని తెలియజేయుట అవసరమని కనబడినది.

హిందువుల విద్యావ్యాప్తి తగ్గుచుండుట

యీ స్థాయిసంఘమునకు మొత్తము జనసంఖ్య ౧౬౩౩౮౦౪౨ అందులో హిందువులు ౧౪౨౩౭౭౪౬ మంది ముసల్మానులు ౧౫౩౪౬౬౬ మంది. సంస్థానములో హిందువులు యెక్కువమంది గనుక సంస్థానాధికారులు వారి విద్యావిషయమై తగిన శ్రద్ధ వహించుకొనుట అవసరము. జనపరిగణన విభాగమునుండి గ్రహింపబడిన యీక్రింది యంకెలవల్ల యీసంస్థానమందలి హిందువులలో విద్యయేమాత్రము అభివృద్ధి జెందుచుండుటలేదనియు, యెప్పటికప్పుడు క్రిందకు దిగిపోవుచున్నదనియు తెలియగలదు.

సంవత్సరము	హిందువుల జనసంఖ్య	విద్యావంతుల సంఖ్య	విద్యలేనివారి సంఖ్య	ప్రతి వెయ్యి హిందువులలో విద్యావంతుల సంఖ్య
1881	8898161	264607	9628674	298
1891	10315249	346475	9569774	387
1901	9870880	250267	9680572	254
1911	11626375	267041	11359334	230
1921	10656453	277056	10379397	260
1931	12176727	406618	11761113	333

మహమ్మదీయులలో విద్యావ్యాప్తి హెచ్చుట

అదేకాలములో యీసంస్థాన మహమ్మదీయులలో విద్యావ్యాప్తి మరియు యీక్రిందివిధముగ అభివృద్ధికనబడెను.

సంవత్సరము	మహమ్మదీయుల జనసంఖ్య	విద్యావంతుల సంఖ్య	విద్యలేనివారి సంఖ్య	ప్రతి వెయ్యి మహమ్మదీయులలో విద్యావంతుల సంఖ్య
1881	925989	45762	860177	494
1891	1138666	70147	1068519	616
1901	1155750	63110	1092640	546
1911	1380990	81260	1299730	590
1921	1298277	115522	1182755	890
1931	1534666	158559	1376097	1035

పై యంకెలవల్ల మహమ్మదీయులు మంచి అభివృద్ధిని అనుభవించుచుండ, హిందువులు ౧౮౯౧వ సంవత్సరము నందున్న స్థితిలో నేయుండిరి. ఈవిషయము క్రింద యివ్వబడిన, పాఠశాలలను, కళాశాలలను పోవుచుండు హిందూ మహమ్మదీయ విద్యార్థుల సంఖ్యలవలన మరింత స్పష్టమగును:—

కళాశాలలలో చదువు విద్యార్థుల సంఖ్య

సంవత్సరము	హిందువులు	మహమ్మదీయులు
1894	23	11
1900	22	12
1905	24	8
1910	49	30
1918	98	207
1925	391	602
1930	483	669

సెకండరీవిద్య నేర్చు విద్యార్థులు

సంవత్సరము	హిందువులు	మహమ్మదీయులు
1894	4553	5524
1900	6418	5496
1905	6002	6107
1910	6251	7985
1918	10500	12546
1925	18006	18974
1930	21506	21624

ప్రైమరీవిద్య నేర్చువారి సంఖ్య

సంవత్సరము	హిందువులు	మహమ్మదీయులు
1894	13810	9855
1900	25323	15324
2905	26419	16516
1910	29359	17645
1918	20809	2[illegible]747
1925	138317	67817
1080	180833	99827

నోటు:——

ఈఅంకెలను చదువునప్పుడు మొత్తము హిందువుల జనసంఖ్య మహమ్మదీయుల జనసంఖ్యకంటె ఎనిమిదిరెట్లు యెక్కువ అను విషయమును దృష్టిలో నుంచుకొనవలెను.

హిందువులు వెనుకబడుట

ఈఅంకెలవల్ల మహమ్మదీయులు విద్యాసంస్థలవల్ల యెక్కువ ప్రయోజనమును పొందుచున్నారనియు, హిందువులు వెనుకబడుచున్నారనియు సూచింపబడుచున్నది. బ్రిటిషిండియాలోను, యిండియాలోని యితరభాగములలోను విద్యావిషయములో ముసల్మానులకంటె హిందువులే ముందుపోవుచున్నారు. ౧౩౪౮ వ ఫసలీ [౧౯౩౯]కి సంబంధించిన హైదరాబాదు పరిపాలనానివేదిక యొక్క మొత్తము సంగ్రహములో యిట్లు చెప్పబడినది:— „పాఠశాలకుబోవు విద్యార్థులలో ముసల్మానులయందు విద్యారహితత చాలతక్కువగానున్నదని తెలిసికొనుట సంతృప్తికరముగానున్నది. మొత్తము జనసంఖ్యలో హిందువులు ౧౦వేలలో ౮౬౭౪ మంది. ముసల్మానులు ౧౧౦౪ మంది. అయినప్పటికిని ఆ వేదికవత్సరములో చదువుచేర్చుకొను ముసల్మానులలో ౧౦౯౦౦ మంది బాలురు, ౧౨౦౦ మంది బాలికలునుగలరు. హిందువులలో ౧౯౮౬౮ మంది బాలురును ౧౮౦౦ మంది బాలికలునుగలరు. బ్రిటిషిండియాలో విద్యావంతులగు ముసల్మానులసంఖ్య ౧౦వేలలో ౮౫౦, పంజాబులో పదివేలలో ౭౯౭. కాని ఏలినవారి రాజ్యములో పదివేలకు ౮౮౦౦ ముసల్మానువిద్యావంతులుండుట జాతీయ మాదావితో సరిపోవునది మరియొకటి లేదనిపించుచున్నది.”

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారు విద్యావిషయములలో సలహానిచ్చు అధికారియగు అబ్దుల్ మేహార్యాగారు ౧౯౩౯ లో ప్రకటింపబడిన తమనివేదికలో యిట్లువ్రాసియున్నారు. „హిందూప్రజలయొక్క భాషాసంబంధములగు అవసరములను ఇంతవరకుకంటె యెక్కువశ్రద్ధతో గమనించి తీర్చవలసియున్నది. విద్యాశాఖవారు యీసలహాను యేమాత్రము లక్ష్యముచేసినట్లులేదు. అట్లుచేయకపోవుటయేకాక ౧౯౧౮లో ఉస్మానియా విశ్వవిద్యాలయము స్థాపింపబడెను. సెకండరీ దశలోను, కాలేజీదశలోను ఇంగ్లీషులో బదులు ఉర్దూలో విద్య నేర్పించవలెనని యేర్పాటు చేయబడెను. ఉర్దూలో విద్య నేర్పించు పద్ధతి నవలంబించుటవల్ల ఉర్దూగాక మరియొక భాషమాతృభాషగాగల విద్యార్థుల అభివృద్ధి ఆటంకపరుపబడినది. ఎందుచేతననగా ఆనేకవిద్యార్థులకు ఇంగ్లీషు యెంతదూరభాషయో ఉర్దూకూడ అంతేదూరభాషయే. ఉస్మానియా విశ్వవిద్యాలయ పట్టములను పొందదలచిన విద్యార్థి అన్నివిషయములనుకూడ ఉర్దూద్వారానే నేర్చుకొనవలసి వచ్చుచున్నది. మహమ్మదీయులకు ఉర్దూ మాతృభాషకావున వారికి ఉర్దూద్వారా విద్య నేర్చుకొనుట అనుకూలము కాని. హిందువులు ఉర్దూలో మహమ్మదీయులంత గట్టివారగుట దుర్లభము. అందువలన వారికి ఆదనపుశ్రమ. హిందువులు ఉర్దూమాత్రమేగాక యింగ్లీషుకూడ చదువవలసియున్నది. బ్రిటిషు యిండియాలో జనులు తమమాతృభాషనేగాక ఇంగ్లీషుకూడ నేర్చుకొనవలసివచ్చుటచే రెండు భాషలభారము మోయవలసి వచ్చుచున్నదని యెన్నుచుండిరి. యీసంస్థానములోని హిందువులు తమమాతృభాషతో పాటు యింగ్లీషునేగాక ఉర్దూకూడ నేర్చుకొనవలసి వచ్చుటవల్ల మూడుభాషల క్రిందపడి యున్నారు. పైచెప్పిన పట్టికలో సూచింపబడినట్లు, ఉర్దూలో విద్యనేర్పు పద్ధతిని ప్రవేశపెట్టుటవల్ల యీసంస్థానములోని హిందువుల అభివృద్ధికి చాలనష్టము కలిగినది. ౧౯౧౮లో కళాశాలలలో ప్రవేశించిన ముసల్మాను విద్యార్థులకన్న ౧౦౯ హిందువులు అధికముగా నుండిరి. సెకండరీ పాఠశాలలలో ప్రతి ౧౦౦ మంది ముసల్మానులకు ౧౦౯ మంది హిందువులుండిరి. ౧౯౧౮లో ఉర్దూలో విద్యనేర్పు పద్ధతిని ప్రవేశపెట్టినతర్వాత ౧౯౨౫లో పరిస్థితి తలక్రిందయ్యెను. కళాశాలలో ప్రతి ౧౦౦ మంది ముసల్మానులకు ౧౦౦ హిందువులును, సెకండరీ స్కూలు మొదలగువాటిలో ప్రతి ౧౦౦మంది ముసల్మానులకు ౧౦౦మంది హిందూవిద్యార్థులుండిరి.

ఇర్విను ప్రభువు సలహా

బహుశా యీపరిస్థితులవల్లనే కాబోలు రాజప్రతినిధియు, ఇండియాకు గవర్నరుజనరలునునగు హిజ్ యక్సెలెన్సీ లార్డు ఇర్విను గారు ౧౯౩౦ డిసెంబరు ౧౫ వ తేదీనాడు హైదరాబాదులో విందుసందర్భమున ప్రసంగములో యీక్రిందిమాట సెలవిచ్చిరి:

„మంచిపరిపక్వమైన వివేకము గలవారైనచో వుస్మానియా విశ్వవిద్యాలయమువిధానమును మహా ఘనతరముగా హించిన వీరియొక్క మహమ్మదీయేతర ప్రజలకు యెంతయున్నదో హిందూప్రజలకును అంతయుక్తముగానుండునట్లు చేయవలసియుండును.”

సాధారణముగా చెప్పుకొనుటకు వుర్దూ యీసంస్థానములో ఆనేకబోటవాడబడుభాష. అయితే యిది నిజముకాదు. ఈ సంస్థానములో మాటాడబడు భాషలనుబట్టి యిక్కడి ప్రజలను ౪ తెగలుగ విభజింపబడినారు. అందులో తెలుగువారు ౬౮౭౨౫౨౮ మంది మహారాష్ట్రులు ౩౭౭౬౨౬౨ మంది. కన్నడీయులు ౧౭౦౪౨౨౬ మంది. వుర్దూ మాట్లాడువారు ౧౫౦౨౩౬౪ మంది కొటుకి యీసంస్థానములో వుర్దూ ఆనేకభాషలకంటె యెక్కువ చాలతక్కువమంది మాట్లాడుచున్నదనియు అదిమాట్లాడువారు సంస్థానములో పదిశాతము మాత్రమేగలరనియు యీఅంకెలవల్ల స్పష్టమగుచున్నది. వుర్దూ హైదరాబాదునగరములోను జిల్లాలలోని యితరముఖ్యపట్టణములలోను మాత్రమే యెక్కువగా మాట్లాడబడుచున్నదని యీసందర్భమున జ్ఞాపకముంచుకొనవచ్చును. ఈ సంస్థానములో వుర్దూమాట్లాడువారి మొత్తము సంఖ్యలో సూటికి ౩౦ మంది తెలంగాణాలోను ౫౦ మంది మరట్వాడాలోను కలరు. తెలంగాణా మహమ్మదీయులలో నూటికి ౧౮ మంది హైదరాబాదు నగరములోనే యున్నారు. మరట్వాడా మహమ్మదీయులలో నూటికి ౫౦ మంది ఔరంగాబాదు, గుల్బర్గా, బీదరుపట్టణములలోను న్నారు. ఈమూడును దక్కను చారిత్రిక చరిత్రలో అతిపన్ని హిత సంబంధముగల పట్టణములైయున్నవి. వుర్దూమాట్లాడువారు ఆత్రాఫ్‌బల్దా జిల్లాలో నూటికి ౧౧ మందియు, మెదకులో ౧౦ మందియు వున్నారు. తెలంగాణాలోనిత క్కినజిల్లాలలో కరీంనగరుజిల్లాలో నూటికి నలుగురు మొదలుకొని మహబూబునగరుజిల్లాలో నూటికి ౭ గురు వరకు గలరు. మరట్వాడా కర్నాటక భాగములలో వుర్దూ మాట్లాడువారిసంఖ్య నూటికి ౧౦. ఇక్కడసహా యీమాట్లాడువారిలో యెక్కువ మంది జిల్లాతాలూకా ముఖ్యపట్టణములలోనే యున్నారనియు గ్రామములలో వుర్దూమాట్లాడువారిసంఖ్య ఒకరెక్కలోనిదేకాదనియు జ్ఞాపకముంచుకొనవలెను. ఈవిషయములనుబట్టి యీ సంస్థానములోని విద్యార్థులందరికిని వుర్దూద్వారా విద్య నేర్పించుట తెలుగు, మహారాష్ట్రము కన్నడము మాతృభాషలుగాగలవారికి చాలఅన్యాయమగును.

అధికారభాషగానుండుటకు ఉర్దూ అర్హత

ఉర్దూలో విద్యనేర్పు పద్ధతి నవలంబించుటకింకొక కారణము చెప్పబడుచున్నది. అదియే సంస్థానములో అధికార భాషయట. యీవాదము గూడా పూర్తిగా సరియైనది కాదు. గ్రామములలో రికార్డులన్నియు, తాలూకా కార్యాలయముల లోని రికార్డులలో యెక్కువభాగమున్ను ఆజిల్లాయొక్క మాతృభాషలోనే వ్రాయబడుచున్నవి. „ఇప్పుడేదన్నను జిల్లా కార్యాలయములలోను వాటిపై కార్యాలయములలోను రికా

రు. ఈ రూలాలోనే వ్రాసియుంచబడియున్నమాట నిజమే కాని పబ్లిక్, ప్రభుత్వశాఖలలో కోర్టులలో యొక్కవభాగము ఆవివిధజిల్లాల మాతృభాషలలో, స్థానిక తాలూకా కాఖలలోను, వైద్యశాఖలలోను, విద్యాశాఖలలోను, పోలీసుశాఖలలోను, మిలిటరీలోను, పరిశ్రమశాఖలలోను, ఉద్యోగములు పొందుటకు పలుమారులు ప్రయత్నము చేయబడిన ను అక్కడి పని యంతయు ఇంగ్లీషుభాషలోనే జరుపబడుచున్నది. ఈ సందర్భమున, జిల్లాలలోని కార్యాలయములలోను న్యాయస్థానములలోను కార్యములను స్థానిక మాతృభాషలలోనే వ్రాసియుంచుటకు ప్రభుత్వము వారిని ప్రార్థించుచు ఈ సంస్థాన ప్రజలు అప్పుడప్పుడు గావించిన తీర్మానములను గమనించవలసినదని కోరుచున్నాము. బ్రిటిషిండియాలోనంతటను దుస్థితి యున్నది. అక్కడి స్థానిక భాష తెలియని అధికారుల సౌకర్యముకొరకు స్థానిక ప్రజల సౌకర్యము త్యజింపబడుచున్నది: పాలకుల కనుకూలమైన మాతృభాషయే అధికారభాషయని అధికారభాషకాబట్టి దానిలోనే విద్య నేర్పవలెననుట యెంతమాత్రము న్యాయ్యము కాదు.”

పరిపాలనా సౌకర్యము

ఈ సంస్థానము భాషలను బట్టి మూడు భాగములుగా విభజింపబడియున్నదనియు, అన్నిమాతృభాషలలో పెక్కు దానిలోకాని విద్య నేర్పించుపద్ధతి నవలంబించుటవల్ల పరిపాలనలో అసౌకర్యము కలదనియు వాదించుచున్నారు. ఈ కష్టము దాటరానిది కాదు. ముఖ్యముగా మాట్లాడబడుభాషలు తెలంగాణాలో తెలుగు, మరట్వాడాలో మరాఠీ, కర్నాటకములో కన్నడము కాబట్టి ప్రతి జిల్లాలో కూడ ఆయా భాషల లోను విద్య నేర్పించు యేర్పాటు చేయవలసిన అవసరము లేదు. తెలంగాణాలో తెలుగులోను, మరట్వాడాలో మరాఠీలోను, కర్నాటకములో కన్నడములోను విద్య నేర్పించు ఏర్పాట్లు చేసిన చాలును.

ప్రాథమిక పాఠశాలలలో విద్యనేర్పు భాష

కాబట్టి హిందూప్రజల సూచనమేమనగా, ప్రాథమిక పాఠశాలలలో కేవల మాతృభాషలోనే విద్య నేర్పవలెను. ఎటువంటి కారణము చేతనైనను మాతృభాష స్థానములో ఉర్దూ నేర్పించరాదు. ఈవిషయమింకను యొక్కవ నొక్కి చెప్పవలసినపనిలేదు. ఏలనగా విద్యాశాఖవారు ఈ సిద్ధాంతమును అంగీకరించియున్నారు. అయితే నేటికిని కూడ ఉర్దూ మాతృభాషకాని బాలురకునైనను ఉర్దూలోనే విద్య నేర్పు పాఠశాలలు అనేకములు గలవనియు చెప్పవలసియున్నది. ఇందుకు కారణము మాతృభాష తెలిసిన ఉపాధ్యాయులు చాలినంతమంది లభించకపోవుటయే కారణమని సమర్థించుచున్నారు. ప్రభుత్వమువారు అంగీకరించిన సిద్ధాంతమును శీఘ్రముగా అమలుపరుపవలెను.

సెకండరీస్కూళ్లలో విద్యనేర్పుభాష

సెకండరీపాఠశాలలలో విద్యనేర్పుభాష ఆజిల్లాయొక్క మాతృభాషయైయుండవలెను. అవసరమైనచో ఉర్దూద్వారా కూడ విద్య నేర్పించవలెను. ఏలయనగా కొందరు మాతృభాష లాగలవారు బాలురందరు పట్టణములలో నుండవలెను. హైదరాబాదు,బీదరు,ఆదిలాబాదువంటి కొన్ని చోట్లలో జిల్లాయొక్క భాష అందరువిద్యార్థులకును సరిపోకపోవచ్చును. వీటియందు ఉర్దూ మాధ్యమముగావారి విభాగములు అనుకూలమైనవో విద్యాశాఖవారు చూచుకొని ప్రత్యేకయేర్పాట్లను చేయవలసియున్నది. ఏపక్షములోనైనను ఒకేచోట నాలుగువిధములైన స్కూళ్లను యవసరము కాదని తెలియును. ఎందుచేతననగా ఓ కేతాలూకాలో ఒక భాషమాట్లాడువారే యుందురు గాని రెండుమూడుభాషలు మాట్లాడువారుండరు. హైదరాబాదునగరము యొక్కయు, యితరము ఖ్యపట్టణములయొక్కయు స్థితివేరు. అచ్చోట్లలో వేరువేరుపాఠశాలలు నిర్మింపవలసియుండును, లేదా ఒకేపాఠశాలలో ముఖ్యవిషయములను రెండుమూడు భాషలద్వారాకూడ నేర్పు యేర్పాట్లు చేయుట యవసరమగును.

కలిజియేటువిద్య నేర్పుభాష

కలేజియేటు, విశ్వవిద్యాలయదశలలో విద్యనేర్పించుభాష యింగ్లీషుగనే యుండవలెను ఇండియాలో విద్యావంతు లందరికిని అతిసామాన్యభాషయైనది. హిందీగాని, ఉర్దూగాని యింకను నిర్ణీతరూపము పొందలేదు. కాలేజీలలోను, విశ్వవిద్యాలయములలోను ఉర్దూ సామాన్యప్రధానభాషయై యుండుచో హిందూవిద్యార్థులకు అంగీకారయోగ్యము కాకపోవచ్చును. హిందువులు ఎంతో శ్రమపడినగాని అట్టి యోగ్యతను సంపాదించలేరు. ఇంగ్లీషుకు మారుగా ఉర్దూ సామాన్యసంబంధభాషగా సమర్థించుటకు పలువాదములు దొరకుటలేదు. ఈ సంస్థానము ఉర్దూద్వారా ఉన్నతవిద్య నేర్పుటను ఏర్పాటు చేసినను వారి విద్యార్థులకు మరేయితరదేశమునను గుర్తింపు లభించుటలేదు. బ్రిటిషిండియాయందు వారికి ఉద్యోగాలు అంతగా దొరకుటలేదు.

సాంకేతిక వ్యావసాయిక విద్య

విద్యలో సాంకేతిక, వ్యవసాయవిషయములకెంతో ప్రాధాన్యమిచ్చి అభివృద్ధిచేయవలెనని ప్రభుత్వమువారితో పాటు హిందువులు కూడ కోరుచున్నారు. గ్రామములలోని స్థితిని గమనించి ప్రాథమిక విద్యలోనే సాధ్యమైనంతవరకు సంపూర్ణముగ నుండునట్లు శ్రద్ధవహించవలెను. గ్రామములయందలి పిల్లలకు పాఠశాలలో నేర్పబడు విషయవిధానము గ్రామములకు సంబంధించి వ్యవసాయకార్యములను అనుసరించి యుండునట్లు ఏర్పాటు చేయవలెను. అయితే వ్యవసాయ వృత్తులు, పరిశ్రమలసంబంధములను పనులతో పూర్తిగా కొంత మునుపటి పరిస్థితి అంత అవసరము యోగ్యమైనదిగా నుండదు.

రెండు శాఖల విధానము

ఈసంస్థానప్రజలిదివరకు రెండుశాఖలవిధానము తీసివేయదగినదని కోరలేదని హిందూప్రజలు అభిప్రాయపడుచున్నారు. ఇతరము ల విషయమై విశ్వవిద్యాలయ విధానమునవలెను అది లేకుండునట్లు చేయుచున్నది. ప్రతిసంవత్సరము అనేక విద్యార్థులు హైస్కూలు లీవింగు సర్టిఫికేటు పరీక్షకు హాజరగుచున్నారు. హైస్కూలు కాలేజీల పరీక్షలయందు పాసగుచున్నారు. “హెచ్. యస్. యల్. సి.” పరీక్షకు విద్యార్థులను తయారుచేయుటకు చేసిన యేర్పాటు పాలకులకు మాత్రమే యోగ్యమైనది, విద్యార్థుల అభివృద్ధికి ఇది అనుకూలము కాదు. కండిషనుకు చేసి మెట్రిక్యులేషను పరీక్షలలో ఉత్తీర్ణులగుటకు యితర విశ్వవిద్యాలయములను చెందిన కాలేజీలలో చేర్పించుటకు వీలులేదు. ఈ విధముగ ఈ విశ్వవిద్యాలయము యొక్క యిండరుమీడియెటు, బి.ఏ. పరీక్షలు ఇతర భారతదేశ విశ్వవిద్యాలయములచే గుర్తింపబడుటలేదు. ఆయావిశ్వవిద్యాలయములలోని యే పరీక్షలకు సమానమని గుర్తింపబడుటలేదు. ఈ సంస్థానములోని వియెటి పరీక్షలలో గెలిచినవారు బ్రిటిషిండియాలో ఉద్యోగములను యుద్యోగములను గ్రహించుటలేదు. రెండుశాఖల విధానమును యింకను కొనసాగించవలెననుటకు ముఖ్యకారణములు: ఈ సమస్య యేమనగా బ్రిటిషిండియాలో కేంబ్రిడ్జిలోని జూనియర్ సీనియర్ పరీక్షలకు తయారుచేయుటయందు అనుకూలమైనవనియు ఈ సూత్రమును తెలుపబడినవి అక్కడ అంగీకరింపబడలేదు. అదే కారణము చేత హైదరాబాదులో కొన్ని సూళ్లు విద్యార్థులను మెట్రిక్యులేషను పరీక్షలకు తయారుచేయుటకు అనుమతించవలెను.

హిందూవిద్యార్థులకు ప్రత్యేక సౌకర్యములు

ప్రాథమికవిద్యావ్యాప్తి ప్రభుత్వముయొక్క ముఖ్యవిధులలో ఒకటిగా గ్రహించవలెను. కాని సంస్థానములో అన్ని మతములకును సమానబాధ్యతగలుగునట్లు చేర్పవలెను! ఈ సంస్థానములో హిందువులలో సెకండరీ విద్యావ్యాప్తి చాలతక్కువగా నున్నది. కాబట్టి వారిలో విద్యయొక్క విస్తరణకొరకు ప్రత్యేక విద్య నేర్పుటకు యత్నము చేయవలెను.” బ్రిటిషిండియాలో ప్రభుత్వమువారు వెనకబడిన ముస్లిములలో హిందూవిద్యార్థులకు ప్రత్యేక యేర్పాటులు చేయవలెననుట విశేషపరిశీలనలో పూర్తిగా యున్నట్టి ఒక కార్యక్రమమును యేర్పరచు కోవలసినదనియు, తత్సంబంధములగు కార్యాలయములు అనగా విద్యాశాఖను వేరేచేయుట ప్రధానముగా తలపవలెనని కోరుచున్నది. ఈ సంస్థానములో హిందువులు నూటికి ౮౫ మంది, మహమ్మదీయులు ౧౧ మంది. (మరియు కొందరు ఇతరులు.) సంస్థానపు విద్యాశాఖ రిపోర్టు ప్రకారము ప్రారంభవిద్య నేర్చుకొను హిందువుల సంఖ్య ౧౦౦౦౦కి ౩౩, మహమ్మదీయుల సంఖ్య ౧౦౦౦౦కి ౯౦.

ప్రాథమిక విద్యావ్యాప్తి

ప్రాథమిక విద్యను వ్యాపింపజేయుట, ప్రాథమిక పాఠశాలల సంఖ్యను హెచ్చించుటకు యెక్కువ శ్రద్ధవహించుట — ఈ విధానమును అమలుపరుపవలెను. ప్రభుత్వమువారి లెక్కలను బట్టి ౨౦౦౦ — మొదలు ౩౦౦౦ వరకు జనసంఖ్యగల ౧౧ గ్రామములకుగాని, ౧౦౦౦ మొదలు ౨౦౦౦ వరకు జనసంఖ్యగల ౧౫ గ్రామములకుగాని, ౫౦౦ మొదలు ౧౦౦౦ వరకు జనసంఖ్యగల ౭ గ్రామములలోగాని ఒక్క బడియైనను లేదని తెలియుచున్నది.

జనసంఖ్యననుసరించి నిర్ణయించిన పాఠశాలలు కాక మహమ్మదీయులు ప్రాతినిధ్యము చిన్నచోటులలో ప్రాథమిక పాఠశాలలు అధికముగా పెంచినను, యింకనుయెక్కువ పాఠశాలలను స్థాపించవలెనని కోరుచున్నారు.

ప్రైవేటు పాఠశాలల అవస్థ

ప్రభుత్వము ఒప్పుకొనిగూడ ప్రభుత్వము వారు ప్రైవేటుపాఠశాలలను స్థాపించుటకు అనేక అడ్డంకులను కల్పించు కొన్ని నిబంధనలను జారీచేసినారు. ఈ నిబంధనలను దుర్వినియోగపరచి అనేక విద్యాసంస్థలు మూసివేయబడెను. ప్రయివేటుపాఠశాలల సహాయము కోరుచున్న అనేక ప్రైవేటు పాఠశాలలు మూసివేయబడెను. ప్రభుత్వమువారు విధించిన ఆంక్షలవల్ల ప్రైవేటునిబంధనలను పెట్టుటకుముందు ౧౩౩౫ ఫసలీ లో ప్రైవేటుపాఠశాలలసంఖ్య ౪౦౫౩. పాటిలో మూతబడినవి ౩౯౪౪. ప్రస్తుతము ఉన్నవి నిబంధనలను ఉపసంహరించినచో ప్రైవేటుపాఠశాలల సంఖ్య ౬౦౦౦ కు మించగలదు. వారు ప్రభుత్వమునకు విన్నపము చేసిరి. అనగా ఈ ప్రైవేటుపాఠశాలలు మూసివేయబడకుండ రక్షింపవలసి యున్నది. విద్యాసౌకర్యములు లేనిచోట్ల ప్రైవేటుపాఠశాలలను ప్రోత్సహించి ప్రజల సంపూర్ణసహకారముతో నడుపవలెను. ఇట్టి ప్రయత్నములకు ప్రభుత్వము సహాయము చేసి ప్రైవేటు విద్యాసంస్థలను ప్రోత్సాహపరచవలెనేగాని, ప్రైవేటు ఉద్యమమునకు నిర్బంధములను యేర్పరచరాదు.

హిందూ బాలికలలో విద్య

అదేవిధముగ హిందూబాలికల విద్యకుగూడ ప్రత్యేక సౌకర్యములను యేర్పరచి ప్రోత్సహించవలెను. ౧౩౩౦ లో ౧౦౦౦౦ మందిలో హిందూ స్త్రీలలో ౧౦౦ మందికి చదువుకొనినవారుండిరి. ఆ రేడు మహమ్మదీయులలో ౧౬౦ మంది స్త్రీలలో చదువువచ్చినవారుండిరి. ౧౩౪౦ లో హిందూ స్త్రీలలో చదువువచ్చినవారిసంఖ్య ౧౨౩౧, వారితోపాటు మహమ్మదీయ స్త్రీలలో ౧౦౦౦కి ౧౫౦ మంది. అట్లే మహమ్మదీయ స్త్రీలలో ౧౫౦౦ కి చదువు వచ్చినవారుండిరి.

హిందూవిజ్ఞానము

పాఠశాలలలో హిందూబాలురకు హిందూవిజ్ఞానము నేర్పబడుటలేదని హిందువులు తలచుచున్నారు. విద్యావిషయములయందు శ్రద్ధకలవారందరును హిందువులను కొందరిని జాగరూకులై ప్రతినిధులతో కమిటీ నేర్పరచినచో వారు హిందువుల సాంప్రదాయములకును అనేకవిషయములకును సంస్థానప్రజల క్షేమమునకును తగినపాఠ్యప్రణాళికను యేర్పరచుట ఉపకారము. అటులే గొప్ప పురాణములకు, శాస్త్రములకు సంబంధించిన విషయములనుగూర్చి బాలురకు నేర్పించుటకై తగిన గ్రంథములు వ్రాయుటకు కమిటీకి వీలు కలదు.

“విజ్ఞానశాస్త్ర” విద్యాశాఖవారు ఇటీవలనొక గస్తి జారీచేసినారు. నీతివిద్యలో మహాభారత, రామాయణముల లోని కథలను పాఠ్యగ్రంథములలో చేర్పవలెనని శాసించినారు. ఇందేమి తెలివితక్కువ యున్నదో యూహింపలేము.”

ముగింపు

ఆఖరుపక్షము కోరునదేమనగా, ఈ విద్యావిషయమునుగూర్చి విచారించుటకై అధికారసభ్యులను అనధికారసభ్యులను గల ఒక కమిటీని యేర్పరచవలెను. ఆ కమిటీలో సంస్థానప్రజలయందు అధికసంఖ్యాకులగు హిందువులు ప్రతినిధులుగా సభ్యులుగా నియమించవలెను. ఆ కమిటీ చేయు సూచనలను ఆచరణలో పెట్టవలెను. ఒక మతస్థులక్షేమము మాత్రమే గమనించుచు తక్కినవారిని ఉపేక్షించుట సంభవించ కుండుటకును, అన్నిమతములయందలి వారికి సరిసమానముగ ప్రజాభిప్రాయమును ప్రకటించుటకును అన్నివర్గముల ప్రతినిధులను సభ్యులుగ చేర్చుకొనవలెను. ఇన్ని మాటలేల? ఈ సంస్థానములో హిందువులు మహమ్మదీయులతో పోల్చిచూచినచో వెనుకబడినవారు. బ్రిటిషిండియాలో అల్పసంఖ్యాకులకు యిచ్చినట్లు వీరికి ప్రత్యేక సౌకర్యములను యేర్పాటుచేయవలెను. ఈ రాష్ట్రములో హిందువులు అధికసంఖ్యాకులైనను వారి స్థితి బ్రిటిషిండియాలో యితర అల్పసంఖ్యాకులకంటె చాల హీనముగనున్నది.

బులెటిన్

వేలముప్రకటన.

ఆదిలోలు తాలూకాలో చేరిన జోగిపేట సహకార సంఘముయొక్క భాగస్వామ్యముగల ఫ్యాక్టరీ కొన్ని అనివార్య కారణములవలన తా|| ౩౦ ఖుర్దాద్ ౧౩౫౧ ఫసలీ మధ్యాహ్నము వేలము వేయబడును. ధాన్యముగాక ౯ండివ విలాయతీ వెనుకకాయ పలిచే ఫ్యాక్టరీ తత్సంబంధములు సామానులు భవనములు దానిసంబంధమగు భూమి కూడయుండును చేరియున్నది యెవరికి వారు హెచ్చుపాట పాడెదరో వారికే వేలము ముగింపబడును.

ఇట్లు

నాయుడు మద్దయ్యగారు

అధికారి, కుర్గి.

మ. ఘ. వ. నిజాంప్రభువుగారికి "హిజ్ మెజస్టీ" బిరుదము

బ్రిటిషు ప్రభుత్వమువారిని పంజాబులో మహమ్మదీయులు కోరునది

ఈనెల ౧౮ వ తేది శుక్రవారమునాడు పంజాబు రాష్ట్రమందలి లాహోరుపట్టణమందు మియాన్ అబ్దుర్రహిమాన్ సాహెబ్ పీర్జాదా అధ్యక్షతక్రింద మహమ్మదీయులయొక్క ఒక బహిరంగసభ సమావేశమయ్యెను. అందు దిగువ ముఖ్యతీర్మానమంగీకరింపబడెను.

[౧] మహమ్మదీయులయొక్క యీబహిరంగసభ చక్రవర్తిగారి రజతోత్సవసమయమున ప్రజారంజకులగు మహాఘనతవహించిన శ్రీనిజాంగారికిని, ఘనతవహించిన భూపాలు సంస్థానాధీశులకును "హిజ్ మేజస్టీ" బిరుదము నొసగ బ్రిటిషు ప్రభుత్వమువారిని కోరుచున్నది.

ముతకబియ్యములో సారము

గాంధిమహాత్ముని వ్యాసము

ఈ ఫిబ్రవరినెల ౧౬ తేదీగల హరిజనపత్రికలో గాంధిమహాత్ముడీ క్రింది సంపాదకీయమును వ్రాసెను:—

బియ్యమువిషయమై ప్రస్తుతము శ్రద్ధగా పరిశోధన జరుగుచున్నది.

ఈసందర్భములో శ్రీశంకరలాలు బ్యాంకరుగారు వ్రాసిన విషయములను యీదిగువ నుదాహరించుచున్నాను.

"పూర్వము ఇండియాలో వడ్లుదంపించినప్పుడు ముమ్మారుబియ్యమునుదంపి బాగుచేసెడివారు. ఆపద్ధతిగానే ఇప్పుడుకూడా దంపవలెనని కొందరియభిప్రాయము. నేను ఒకసారిమాత్రము దంపినబియ్యమును, రెండుసార్లుదంపినబియ్యమును, ముమ్మారుదంపినబియ్యమును వేర్వేరు నమూనాలుగా తయారుచేసినాను. ఆనమూనాలు మీకుపంపినాను.

మట్టు మొదటిప్రకరణము ధాన్యమునకు [illegible] చేయుచున్నది. చేబియ్యం తినగలితో ఊకమాత్రం తీసివేసినాను. ఈబియ్యం కొంచెం ఎర్రగా ఉన్నవి. ఉడుకుటకు మాత్రం ఆలస్యం. రుచికరమైనబియ్యంగా ఉన్నది. త్వరగా ఉడుకుటకై యీబియ్యమును ముందుగా నీళ్ళలో నానబోసి యుంచవలెను. నానబోసివుంచేయెడల త్వరగా ఉడుకును. అందువల్ల అన్నం మరింత తియ్యగాకూడావున్నది. ఈబియ్యపుఅన్నము జీర్ణమగుట కష్టమని కొందరు అన్నారుకాని నాకుఅట్టిబాధ ఏమియు కన్పించలేదు. ఈబియ్యమునే ఇంకొరెండుసార్లు దంచేయెడల, జీవధాతువులుగలతవుడు వగైరా భాగములన్నియు అందులోనుండిపోవును. ఈవిషయములో నిజము నిర్ధారణగా తెలిసికొనవలెనంటే వైద్యశాస్త్రం, ఆరోగ్యశాస్త్రం చదివిన పెద్దలనుకూడా అడిగి తెలిసికొనవచ్చును. కేవలం ఊకమాత్రం చేబియ్యంతినగలిగిన తీసివేసేయెడల, ౧౦౦శేర్ల తూకం గలవడ్లకు ౭౪ శేర్ల తూకంగలబియ్యం దిగుమతియగును అనగా ముప్పాతికవంతు తూకముగలబియ్యం దిగుమతియగును అనగా పాతికవంతుతూకం తగ్గును. రెండుమూడుసార్లు దంచేయెడల నూటికి ౪౦వంతు తూకం తగ్గిపోవును. నేను బెరసాల్ అనే గుజరాతీపేరుగల ధాన్యమునే యీవిధంగా పరీక్షించిచూచినాను. ఇదిగాక వంకేక సాతీ ఆనేధాన్యం ఇంకొకటికలదు. దీనివెలమణుగు ౧కి ౧-౧-౨-౦ ఉండును. గింజపిరగాఉండును. సులౌవ్యాల, లేక ఖోలీఆనేధాన్యం గ్రామములు విశేషంగావాడుకుంటారు. ఇదిమణుగు ౧కిని ౧-౦-౦ ఖరీదుఉండును. సుకతాలీ ఆనేధాన్యం పైరెంటికన్న మేలైనది. మణుగుకు ౧-౨-౦ లు ఉండును. సుఖవేల ఆనేధాన్యం మణుగుకి రు ౧-౩-౦ ఉండును. ఎలాయిచీఆనేధాన్యంకు వాసనగాఉండును. పైదానివలెనే ఖరీదుఉండును. జీరాసాల్ ఆనేధాన్యం వెల మణుగు రు ౧-౪-౦ మొ॥ రు ౧-౮-౦ వరకుండును. కామోదఆనేధాన్యం మణుగుకి ౧-౧-౨-౦ ఉండును. మంచిసువాసనగాఉండును. బ్రాన్ పాంఖడీ అనే ధాన్యం మణుగుకి రు ౧-౧-౨-౦ మొదలు రు ౨-౪-౦ వరకు ఖరీదుండును"

పైరీతిగా శంకరలాలు బ్యాంకరుగారు వ్రాసిరి.

శంకరలాలు బ్యాంకరుగారు పరిశోధనచేసినట్టు ఆబియ్యపు విషయములో వైద్యశాస్త్రపరిశోధనలు చేయబడినట్టుగా వైద్యగ్రంథములో నాకు కన్పించలేదు. వివిధంగా పాలిశ్ చేసిన బియ్యమును ప్రయోగములు పరీక్షించి అనుభవసిద్ధంగా తెలిసికోవలెను. ఆమాత్రపు దాని పోషకసత్త్వము బోధపడగలదు.

అయితే అన్నంవండుటలో మాత్రం ఒక విషయమును గమనింపవలెను. అన్నము పొడిపొడిగా మెతుకుమెతుకు అంటకుండా ఉండవలెనని యెంచి వార్చిన గంజివార్చివేయుచుండేది. ఈవిషయములలో ఆమెతోవాను అనేకసార్లు తగాదా వచ్చింది. ఆరోజులలో నేను మామూలు బజారుమరబియ్యమునే తెప్పించి ఉపయోగపరచేవాడను. మెరుగుపెట్టనిబియ్యమునకు ముతకబియ్యమునకుగల తారతమ్యమును నేనుగ్రహించియుండలేదు. అయినప్పటికిని గంజివార్చకుండ అన్నము మెత్తగా ఉడికినప్పటికిని దానినే ప్రశస్తమని తినుచుండేవాడను. ఈపద్ధతి చాల ఆరోగ్యకరమని వైద్యశాస్త్రజ్ఞులొప్పు గ్రహించినది. కనుక యీసారంగల ముతకబియ్యమును కూడా గంజివార్చకుండ అరఎసరుగానే వంటచేయుట యత్యంతావశ్యకమైయున్నది. జీర్ణశక్తిని వృద్ధిచేయుగల ధాతుపదార్థములు గంజివార్చుటవల్ల తొలగిపోవునుగనుక గంజివార్చరాదు. అన్నముకూడా చాలరుచికరముగానుండును. అయితే ముతకబియ్యపుఅన్నము చాలాసారవంతమైనదగుటవల్ల తెలుపెక్కిన బియ్యపుఅన్నముకంటె కొంచెముతక్కువగా తినవలెను. తగ్గించితినేయెడల, జీర్ణమగుటకొట్టియాటంకము నుండదు. ఆహారసారము పూర్తిగా వంటకములో నిలిచియుండు వంటకముసైతము కొంచెముతగ్గించియే తినవలెను. అట్టిచో భోజన ముదాత్తముకాగలదు.

[ఆంధ్రపత్రిక]

ఇండియాబిల్లుకు సంస్థానమంత్రుల సవరణలు

మన హైద్రాబాదునుండి సర్ అక్బర్ హైదరీగారు యేపనిమీదవచ్చి ఢిల్లీకిపోయినారో ఆసంస్థానమంత్రుల సభయిపుడు ఇంగ్లండులో పార్లమెంటుచర్చింపబడుచున్న ఇండియా రాజ్యాంగచిత్తుశాసనమునుగూర్చి ఆలోచించియుండవలసిన ౨౫వ తేదివరకుసభను తప్పుదలచేసిరి.

మంత్రులసభ వారుపైచిత్తుశాసనములో కొన్ని సవరణలుచేయవలసి యున్నదనికోరిరి. ఈసవరణలు ఆమోదింపబడినప్పుడుమాత్రమేగాని తాముఫెడరేషనులోచేరి నంగీకరించబడినదేగాని తాముఫెడరేషనులోచేరజాలమనివారుచెప్పిరి. ఈసవరణలను పార్లమెంటులో ప్రతిపాదించుటకై ఈమంత్రులసభ వారు పార్లమెంటుసభ్యుల నెవరినిగాని కోరరు. కాబట్టియిప్పుడు మూహించవలసినదేమనగా సంస్థానములు ఫెడరేషనులోచేరవలెనని బ్రిటిషుప్రభుత్వమువారికి యిష్టమున్నచో ఇండియాసెక్రటరీయగు సర్ శామ్యుయల్ హోరుగారే యీసవరణలనన్నిటిని ప్రతిపాదించి ఆమోదించబడునట్లు చూడవలసియుండును.

ఈసవరణలలో ఒకటియేమని తెలియుచున్నదనగా ఫెడరేషనులో చేరబోవుప్రతి సంస్థానాధిపతియు తానుతన పక్షముననేగాక తనభావిసంతతి పక్షముననను ఇండియారాజ్యాంగ శాసనమునకు ప్రజలకును అన్వయించుచునని మాటయివ్వవలసియుండును. ఇట్లుచేసినచో శాసనముచేసిన పార్లమెంటు యొక్క అధికారమునకు లోబడుటయగునని యుఅందుకు సంస్థానప్రభువులు యెంతమాత్రము అంగీకరించరని యు కాబట్టిసంస్థానప్రభువులనుండి అట్టిమాటగోరుభాగమును ఇండియాబిల్లులోసవరించవలెనని సంస్థానమంత్రుల సభవారుతలచిరి.

రాజ్యాంగవారములో బొంబాయిలోసంస్థానప్రభువులసభజరుగును. ఆసభలోవారుమంత్రులసభవారుసూచించిన సవరణలు యెట్లుపార్లమెంటుచేత ఆమోదింపజేయవలెనను నది ఆలోచించుటకు నిర్ణయించబడుచున్నది. బహుశా యిద్దరుముగ్గురు సంస్థాన ప్రభువులు యీసవరణలను బ్రిటిషుప్రభుత్వమువారికిని పార్లమెంటుసభ్యులకును వివరణచేసి రాజ్యాంగశాసనములోచేర్పించుటకై రాయబారులుగాపంపబడుదురనియు, యీసందర్భమున నవాబ్

సర్ అక్బర్ హైదర్ నవాజ్ జంగ్ గారు (హైదరాబాదు దక్కన్) ను, సర్. వి. టి. కృష్ణమాచారిగారు (బరోడా) సర్ ప్రభాశంకరపట్టాణిగారును పంపబడవచ్చునను ఒకవదంతిని యునైటెడు ప్రెస్సువారు తెలుపుచున్నారు.

గానకళ

శ్రీ నాగభూషణకవిగారి మొదటిఉపన్యాస సంగ్రహము

"ప్రపంచవిజ్ఞానప్రతిపత్తులను శాస్త్రములెట్లు మూలాధారములో ఆట్లేవిశ్వమానవకళ్యాణమునకు మానవనిసర్గప్రతిభాశోభలగు. విశ్వమైపెంగిం తితరమహాస్యాన్వేషణకు, బ్రహ్మానందరసనిష్పత్తికి కళలుగూడ పరిపూర్ణమైనవే." శాస్త్రములు మనుకళలును ఆక్యమొక్క టియే యైనను, సర్వలోకములపాలింపు సత్యధర్మమాత్రములనిర్వచనమునకు రెండును మార్గదర్శకములే యైనను కళలకును.శాస్త్రములకును, మార్గములలోను. వస్తుప్రపంచమందును, తాత్కాలికావధియందును భేదము లేకపోలేదు. శాస్త్రములకునిత్యాశయము సత్యము,ధర్మము,కళలకును పరమావధి యదియేయైనను, తాత్కాలికాశయముసౌందర్యపిపాస. కళలకుసౌందర్యమే ఆనందమే పరమావధియనియుచెప్పవారుకొందరుగలరు. కానివారిమాట సత్యధర్మములుపరమావధియనుమాటకు విరుద్ధమనుకొనవీలులేదు. ఏలయన. "నిజమగు,శాశ్వతమగు, ఆకళంకమగుసౌందర్యము ఆనందము తాండవించుచోటులనే సత్యము,ధర్మముకూడా మూర్తీభవించుచుండును"

శాస్త్రములు మానవునిబుద్ధి,మేధ తర్కములను వంటబట్టించినవి. కళలుబుద్ధి,మేధ, తర్కములప్రబోధముతో తగిలించుటతో నాగకవాటిద్వారా భావనాపరిణామమునకు [illegible] మార్గములనవరించును. అందువలన నేత్రేంద్రియపరిజ్ఞాన భేదములకనుగుణము నాసౌందర్యారాధనాగవేషణములయందును తారతమ్యము లేర్పడుచుండును. ఏకకాలమునుండియేకళను అనాదిపేరుక ఆనందసంసిద్ధికై ఒకదానికొకటిసహకారియగు గుణములదై యున్నది. కావున చిత్రలేఖనములో కొన్నిసోపానములతిక్రమించినచో లేఖకునిహస్తనైపుణ్యము కవితాసృష్టిప్రతిభలనలవరించుకొనుచున్నది. ఆట్లేకవిత్వములో కొన్నిమెట్టుదాటినచో కవిబ్రహ్మసృష్టివైచిత్ర్యము గాయకుని సహజమాధుర్యగీతికానందములో లయించిపోవుచున్నది. ఈవిధమున నేగానరసప్రవాహములో కొంతసేపుమునిగిలేచిన గాయకుని నైసర్గికగీతామాధుర్యములేఖనాప్రతిభలో స్తంభించి మూర్తీభవించుచున్నది.

ప్రతికళకునుజీవనాధారములురెండు. ౧ వస్తువు ౨ లేక విషయము. రెండవదిరూపము. కళలకెల్లను భావ్యదర్శము ప్రతిరెంటిని కేంద్రీకరించి ఒకటిగాలయింపచేయుటయే. ఈదృష్టితోపరిశీలించినకళలలోకెల్ల గానము శ్రేష్ఠమనియు, యీదివ్యగానము త్రిమూర్తి ప్రార్థనగా సులభము గాపరిపాలింపుచున్నదనిచెప్పవచ్చును. ఏలననగా తాఅన్నికళలలోను విషయమునకును రూపమునకును భేదము కనుపింపదు యేయుండును. చిత్రలేఖనము చూడుము. లేఖకుడొకప్రశాంతసంధ్యాసుందరిమనోహర్యాని ఒకపచ్చకొండయొక్క సౌందర్యమైకోరికలనుచిత్రించినాడనుకొనుడు. యింతవిషయ మెంతతన్మయానంద దాయకమయినను చూపరియాలంకారము ఆయనచేయెక్క నైపుణ్యముచేతను వెలుగునీడలప్రమాణం పోషణపులనను తినుచిత్రవిచిత్రపు రంగులనియుమితసమ్మేళనమువలనను కలిగినదనిమరచిపోజాలము. అరంగుల కలయికలో ఒకచో కొంచెములోపమున్నదనుకొనుడు. వెంటనేమాపరివస్తువునుమరచి రూపము నుఖండింపసాగుదుము. ఇటులే విశ్వములోకూడ వస్తురూపములభేదమును పాఠకుడుగ్రహించుమనేయుండును. కావున నేను పదప్రాధాన్యము వస్తురూపభేదములనుమాపుమాపి దానినొకటిగా లయింపజేసి కేంద్రీకరింపజేయుటయేయని చెప్పుటకొనలవారును ఒప్పుకొనుచున్నారు. ఈకళారహస్యసంసిద్ధిగానమునందు సులభలభ్యము: ఈకళాసంసిద్ధియే [illegible] గాన [illegible] రంగములలో మానవునిన్యాపనము లయింపజేయగల గానము [illegible]. [illegible] గానకళ [illegible] వరవశ్యముయింపు [illegible] చెప్పుడును కేవలము మధుర్య [illegible] నియుపర్చి [illegible] లింపజేయుటకు [illegible] గానమునందే మేళవింపుగాలయించిన [illegible] మే అనుభవించి విశాలాన్వేషణమగు గానమునందు కొన్నిసోపానములనుగడచి [illegible] పుకు [illegible]

[illegible]

మద్యపాన నిషేధము

[illegible]

[illegible] గారి [illegible] జిల్లాధికారులు [illegible].

అగ్గిపుల్లలపై సుంకము తగ్గింపు

ప్రభుత్వ ప్రకటనశాఖనుండి [illegible] ప్రకటన చేయబడినది:...

[illegible]

		[illegible]
[illegible]		[illegible]
"	(౨) "	[illegible]
"	(౩) "	[illegible]

కరోడ్గిరి శాఖవారి ఆజ్ఞ

[illegible]

గష్తీనం. [illegible]

కరోడ్గిరి శాఖఅధికారి అదాలతులో

కేసులనడుపు అధికారము

[illegible]

* * * * * *

గష్తీనం. [illegible]

[illegible]

[illegible]

(గంత కేత దాటాగా)

మాల్గుజారీమంత్రి మొదలైన పదవుల యేర్పాట్లు

హైదరాబాదు [illegible] —

[illegible]

రుద్రూరు వ్యవసాయ ప్రదర్శనము

[illegible]

హైదరాబాదు [illegible]

[illegible]

సిలోనులో మలేరియా అనుభవించినవారికి క్వైనాలో

నమ్మకము పోయినది —

ఈ ప్రశంసా పత్రములను,

శిఫారసు జాబులను

చదువుము

కేగాలేనుండి మలేరియా అంతకంతకు తగ్గుటపోయి ఆకస్మికముగా హెచ్చుటకు ప్రారంభమైనదని వార్త చేరినది. పోయిన మలేరియా మరల మరలవచ్చుచుండుటచే రోగులకు క్వైనాలో విశ్వాసము పోవుచున్నది.

(౧౯౪౫-౪-౩౦ నాటి టైమ్స్ ఆఫ్ ఇండియా).

కిరిల్లా, సిలోను

నేను యీగోలీలను మలేరియాచే బాధపడుచుండిన కొందరు కూలీలకిచ్చితిని. చాల ఆశ్చర్యకరముగ అవి పనిచేసినవి: జ్వరము రెండు రోజులలో తగ్గినది.

మలేరియావల్ల బాధపడువాడెవడు నాకు కనిపించినను నేనతనికీయీ మాత్రలను శిఫారసుచేయగలను.

సూపరింటెండెంటు

తాలాగహా హెనా యస్టేటు

బీహార్ సెంట్రల్ రిలీఫ కమిటీ

(మెడికల్ డిపార్టుమెంటు)

మోతీహారి

"మీరు బీహారుసెంట్రల్ రిలీఫ కమిటీయొక్క వైద్యశాఖకు మీ అంటిమలేరియాగుళికలను కావలసినన్ని యిచ్చియుండిరి. నాసహాయకులు వాటిని ఉచితముగా పంచిపెట్టిరి. నేనున్ను మలేరియాతగిలినవారికి వాటినిచ్చితిని. అనేకరోగుల విషయములో యీ మాత్రలవల్ల తీక్ష్ణజ్వరములున్ను, అంతర్గత జ్వరములున్ను తగులుచుండుట మూడు రోజులలోనిలిచిపోయెను. దీర్ఘకాలమునుండియున్న మలేరియా కు కూడ యీ మాత్రలవల్ల నయము కనపడెను." "నాకుయీగోలీలవల్ల సంపూర్ణ సంతృప్తి కలిగినది."

యం.బి.బి.యస్. (బొంబాయి)

డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసరు.

బొంబాయి

"నేను మీ అంటిమలేరియా గోలీలను వాడిచూచినాను, మంచి ఫలిత మొకల్గినది. మీ బిల్లుతో కూడా యీజాబు మీకందించువానిచేతికి మరి మూడు సీసాల నిచ్చి పంపుము.

యల్ ఆర్.సి.పి. (లండన్)

యం.ఆర్.సి.యస్.(ఇంగ్లాండ్)

హైద్రాబాదు మునిసిపాలిటీ

"ఈ శాఖోద్యోగులు అమీను అంటిమలేరియాగోలీలను పంచిపెట్టి, ఉపయోగించి చూచినారు. మంచిగా పనిచేసినవి.

మునిసిపల్ కమిషనరుకుబదులు

అష్రఫ్ నవాజ్ జంగ్

పాలీక్లినిక్,(హాస్పిటల్)

బొంబాయి

"నేను [illegible] బీహారు సెంట్రల్ రిలీఫ్ కమిటీకి [illegible] మెడికల్ ఆఫీసరుగా పనిచేయుచున్నప్పుడు మీ అంటిమలేరియా గోలీలు ప్రయోగించగా మంచిఫలితము కనబడెను.

మలేరియాతో బాధపడువారికందరకు [illegible] యీ మాత్రలను వాడుటను గట్టిశిఫారసుచేయగలను" యం.బి.బి.యస్.

ఏ విషయమున జూచినను యిది క్వైనాకంటె మంచి ఫలితము నిచ్చునది

దీర్ఘకాలము బాధించు వరుసజ్వరములు, పెరుగక కాచుజ్వరములు—వీటిలో యెన్నిరకములుకలవో అన్నిరకములను అమీనుఅంటిమలేరియా గోలీలు నయముచేయును. ఈగోలీలు తప్పక నయముచేయును. వాటివలనకలుగుఫలితము స్థిరమైనదని రుజువుచేయబడినది. ఎప్పటికినిఒకసీసా దగ్గర వుంచుకొనుము.

ఈ ప్రత్యేకౌషధములో గులాంచా యక్స్ట్రాక్టు, చిరెటాయక్స్ట్రాక్టు, ఖాక్సిల్ యక్స్ట్రాక్టు, కాస్టామోమిసెనా, సింకోనారజ్, కాఫ్ర, యింకను యితర నిర్దోషములైన ఔషధులుచేర్చబడినవి. ఆర్సెనిక్, స్ట్రిక్నైను,అకొనైటు మొదలగునవిదీనిలో చేరలేదు. క్వైనావల్ల చెవుడుకల్గుటతప్పనిసరియైనవుడుయీ మాత్రలు నిక్కముగ తీవ్రమొకరములు. స్త్రీలుగర్భవతులుగ నున్న [illegible] దోషములు గల్గినను [illegible] యీ మాత్రలు వాడవచ్చును. శిశువులకు బాలురకుకూడ వీనిని వాడుటవల్ల ప్రమాదము లేకుండుటయేగాక లాభము గలదు

అమీను

అంటి మలేరియా

గోలీలు

యం.బి.బి.యస్.

అబు హైసూలు,

హాంకు కబు.

"మీ అంటిమలేరియా గోలీలు అమితాశ్చర్యకరములైనవి"

మెసర్సు. జి. హెచ్. [illegible]

గోల్డుమెడలు

౧౯౩౯వ సం॥పు ఎచ్. ఓ. ఎచ్. [illegible] కమిటీవారు అమీనుప్ [illegible] సంగాను యిచ్చిన మొదటితరగతి బిరుదు నకు.

ఏ. అమీన్ అండుకో

౧౧౧౫. క్రీవ్ రోడ్డు, కార్నాక్ బందర్,

బొంబాయి ౯.

టెలిఫోను నెం. ౩౦౭౨౧, [illegible]

టెలిగ్రాం "అంటిక్వినిన్"

(బ్రాంచి:— యక్సిబిషన్ బిల్డింగు, హైదరాబాదు, [దక్కను]

[illegible]

దీని యేజంట్లు

మెసర్సు గొంగ్లే నాయుడు అండ్ కొ., [illegible], యిజ్రాస్ట్రీటు, కలకత్తా

అందరు పచారీవ్యాపారులకు [illegible] దొరుకును.

ఈ జిచిత్రమును [illegible] యుము

[illegible]

[illegible]

ప్రాచీన కవులు

శ్రీ. మా. నాగభూషణకవిగారి ఉపన్యాసము

హైదరాబాదు; ఫిబ్రవరి ౨౨:—

ఈనెల ౨౧ వ తేదీనాడు శ్రీయుత మాముడూరు నాగభూషణముగారి రెండవయుపన్యాసము "ప్రాచీన కవులు" అను విషయమును గూర్చి జరిగెను.

ఉపన్యాసకులు తమయుపన్యాసమును ప్రారంభించుచు ఆయా కాలములలో మానవుని యభిరుచిని తృప్తిపరచి యున్నదగు మానవుని యంతరంగమున నాటుకొనియున్న ప్రాచీన మార్గములనియు, నాదవిద్యయు, గానము, చిత్రలేఖనము అనియు, కవిత్వము రసావేశమున కుపస్థాపనమైనను, దానిగల ప్రాచీనత్వమునను అందరకును సులభముగా గ్రాహ్యము కాకపోవుటయు, మోహించిన కోలది ప్రాచీనములు గాను తన్మయత్వము కలిగించుచుండునని "టెంపుల్" [Temple] అనునాయన కవిత్వము కళలలో నెల్ల అగ్రస్థానము కవిత్వమునకొసగుచు ఆయన గీతము, చిత్రలేఖనము, వాగ్విజృంభణ సౌందర్యములు మూర్తీభవించియున్నవని చెప్పినాడనియు, అనంతసృష్టియే సృష్టికిమూలకారణమనియు, కష్టము, దుఃఖము, ఆశాభంగము లీవి సోకకయున్న జన్మకారణములనియు, ఇవి ఉపయోగపడు నిది కవిత్వమునకు మార్గమేర్పడుననియు తెలిపిరి.

శ్రీ నాగభూషణంగారు కవిత్వమున భావమునకు, భాషకుగల సంబంధమును వివరించుచు కవిత్వమునకు భావమునకు ప్రాణము, భాషలింగము అనియు, భావములేనిచో భాషలేదు. భావలేనిచో భాష లేదనుసూక్తి ముఖ్యమనియు, కవులు సహజులు: అభ్యాసులు, ఉపదేశకులు అనియు మూడు విధములనుందురనియు త్రివిధకవులలో అలోచింపదగినవారు సహజకవులేననియు, కవిత్వమెంత సహజమో భావము నంత సహజముగను, సరళముగను భావములోఆడిన శోభించుచుండుననియు, భావము వ్యక్తమైనను, భాషవిలక్షణమై, సంస్కారబద్ధమై, నియమశోభితముగాయుండవలెననియు భావము సలక్షణమయి స్వాభావికమై సహజమాధుర్యము గలిగియున్నచో భాషము న్నతునవిలోపించియున్నచో రసపోషణమునకు భంగము కాదనియు, రెండువిధములగు భిన్నాభిప్రాయభేదములిప్పుడు ప్రబలియున్నవనియు తెలుపుచు తాము రెండవయభిప్రాయమగు విలక్షణమగు భావముగను రసాతిశయము కలుగనిభాషయనసరము నివిశ్వసించువారలలోనివారమనియు, రసపోషణమునకు రసోద్రేకమునకు, రసానందమునకు అభ్యంతరమునాకలిగించు భావనియమములు ఉల్లంఘనము చేయుటయును నుడివిరి.

అపిమ్మట భూషణంగారు పూర్వకవులగు నన్నెచోడ, ఎఱ్ఱన, సోమయాజి, నన్నయ, శ్రీనాథుడు, పోతనామాత్యుడు మొదలగువారల కవిత్వము యొక్క విశేషములను చూపుచు వారు ఆంధ్రభాషాభివృద్ధికి గావించిన సేవను కొనియాడిరి.

ఆధునిక కవులు

హైదరాబాదు; ఫిబ్రవరి ౨౪.

ఈనెల ౨౩వ తేది సాయంత్రము ౬ గంటలకు శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయమున శ్రీయుత నాగభూషణంగారి మూడవ ఉపన్యాసము "ఆధునిక కవులు" అను విషయమును గూర్చి జరిగెను. ఈసభకు శ్రీయుత లక్ష్మీరంజనము. బి.ఏ; గారు అధ్యక్షులుగ నుండిరి.

ఉపన్యాసకులు కవిబ్రహ్మయనదగు తిక్కనచే సృష్టింపబడి నానాకవుల మొనవ్వబడి జిలుగుతియ్యని పలుకులచే వేలచేసాపబడిన తెలుగుకవితా సతియు శ్రీనాథ, పోతనాదులరసాధిదైవోపాసనలమున్నదు పోషింపబడి పెద్దన, ముక్కుతిమ్మన చేమకూరవేంకటకవి వర్యాదుల మెత్తనిజలుగుపోకడలకొలవాలమయి నలుకొంది పరిపూర్ణదశ పొందినవిదప తరువాతి కవులాసుమము పండలి మరందాస్వాదనము మరచి, కేవలమత్తుసుమకింజల్కదళ సౌకుమార్య రామణీయకము లేవ్యవస్థములనిర్భవించి తీర్థాముణీయకతనుగూడ కొంత తారతమ్యమగుటమాని నియమములతో గూడిన అనుశృతము లైనమెరుపులను మాత్రమే అలవరించుచునచ్చి వంపుననైన మకరందపరిమళములు క్రమేణనశించి కేవలము అర్థిసౌభాగ్యవంతుసౌందర్యములకాలవాలమయి ఆంధ్రకవితాకన్యుకను నాడిప్రక్కలయి స్పృశించి నశించిపోవుటకు సిద్ధముగా నుండ సాగెను. ఉపన్యాసకులు తమయుపన్యాసమును సాగించుచు పదునాల్గవ శతాబ్దము మున్నకాలము నుండి ఆంధ్రకవితా విశ్వసమున సంచరించుచుండిన మానవకోటములు చేయాచ్చబడినవి యూనూతనదరము ప్రారంభమయినదాని తెలుగుభాషనివాళ్లకొత్తజీవము తోస్పబడెనియు ఎప్పటికప్పుడు జగద్గుణసిద్ధాన్తములతోపాటు సర్వతోముఖముగా విజృంభించి సర్వలక్షణలక్షితమును నూతనమార్గముల నూతనభావముల నూతనభాషాసమయము లవలంబించుకొని జీవకళతో వెలుగొందుచు వెనుకబడవేయక ముందరకే పోవుచున్న దనియు నావతారికపట్టుచున్న ప్రబంధకవుల మార్గము లనసు నవనవతా ప్తిలోని

ఆధునికకవిత్వమార్గములకును విషయమునను వస్తువునను భావమునను భావయంతులను శోభితిమున్నను సఖ్యమును లేవని తెలిపెను. ఆంధ్రకవితాశోభితములు గోచరించుచున్నవనియు భగవంతుడు రాజాతప్పతితితులకు వ్యాకరణకర్తలకు వారియునుత్తర యుండదగదనువిశ్వాసము అన్నివిధములకూపరి సర్వసామాన్యమైన వ్యావహారికములతో ప్రధానములుగాతీసికొని విస్తరించుట పరిపాటియైనదనియు ప్రబంధములయూ పమున వెలయు గద్యపద్యములతో ఉత్తమకవిత్వవస్తువు రాదయును అనుగంటివనలలు నాటకములు జీవితచరిత్రలు కథలుమున్నగు గ్రంథములు కూడ ఉత్తమకావ్యములలో పరిగణింప బడుచున్నవనియు స్వభావసిద్ధమైన ఆనవ్యాపారములను. భాషాప్రాముఖ్య మెందాంతముభావములాన్నతలను, జ్ఞానార్థభూయిష్ఠమును గొడిదకవిత్వములనువదలించి స్వభావమున్న తెలుగునకు క్రొత్తదనకలియైన సంపూర్ణభావభరితమును కావ్యములే మేము సృష్టింపబడుచున్నదనియు, నియమశోభితమై, లాక్షణికబద్ధమై పాండిత్యమూలమును భాషయేకావ్యమున పెంపొందవలయునను నియమశృంఖలములు త్రెంచివైచి, కావ్యోద్దేశము పాండిత్యప్రదర్శనము కాదనియు, రసౌచిత్యమునను భంగమునొందించు నియమలక్షణములు వర్జితములనుసిద్ధాంతము దిగంతరములను మారుమ్రోగుచున్న దనియు వెల్లడించిరి.

ఇట్టి నవీనాశయములు. నూతనమార్గములు. నవ్యసాంప్రదాయములుగలిగి తొల్లిటి స్వాతంత్ర్యకవితాలోకమును స్మరించి, యితరభాషాసాంప్రదాయములచవిచూచి, ఆంధ్రకవితాకన్యనియమశృంఖలముల ఛేదించి, సంస్కరించి దేశభాషలందు తెలుగు తెప్పయను సిద్ధాంతమును జావ్యచేసిన శ్రీ. కే. శ్రీకందుకూరివీరేశలింగముగారి ఉపన్యాసము ప్రశంసించిరి. తర్వాత కవిగారు గ్రామ్యభాషకు ప్రాముఖ్యమిచ్చిన గిడుగు రామమూర్తి పంతులుగారి భాషాసేవను కొనియాడిరి. కళాప్రపూర్ణ వేదము వేంకటరాయశాస్త్రిగారే వారురచించి ప్రతాపరుద్రీయమను నాటకములో కొన్ని పాత్రలకు గ్రామ్యభాషనే ప్రయోగించియుండ ఒక గ్రామ్యమే పయోగించవచ్చునా యనుపదియనువిషయమై సందేహమూ తిండిబాలనరి.

తరువాత ఆధునికకవులలో పేరు గాంచిన శ్రీ. శ్రీ. గురజాడ అప్పారావు పంతులు. చిలకమర్తి, పానుగంటిలక్ష్మీనృసింహంశర్మ మాదిరవరపుంగారిని రాయప్రోలు సుబ్బారావుగారిని అబ్బూరిరామకృష్ణా రావుగారిని దువ్వూరిరామిరెడ్డిగారిని విశ్వనాథసత్యనారాయణగారిని, వేదుల సత్యనారాయణ శాస్త్రిగారిని, నాయనిసుబ్బారావుగారిని, నండూరి వెంకటసుబ్బారావుగారిని ప్రశంసించి వారురచించిన గ్రంథములనుండి కొన్నిపద్యములను గీతములను శ్రావ్యముగా పాడివినిపించిరి.

నీకేగాక తమకుతెలియనిఆధునికకవులెందరో యుండవచ్చునని సూచించి నాగభూషణకవిగారు తమయుపన్యాసము ముగించిరి.

కవిగారికి స్వాగతపత్రము

మొదటియుపన్యాసదినమున శ్రీ మతినందరికి వెంకటరావుగారు కవిగారికి మనోహరమగురీతిని వ్రాయబడినఒక స్వాగతపత్రమును అర్పించిరి.

జీవాత్మను పరమాత్మనుఐక్యముచేసేది, పండుగలలో బచ్చాలలో ప్రపంచాన్నంతా తృణీకరింపజేసే విషయాన్నంతటిని అనేది —— అట్లాంటిమేదైతేగలదో అట్టిఆహ్లాదంకవిగారిరాకవల్ల సంప్రాప్తమైనదను ఉపోద్ఘాతంతో స్వాగతపత్రము ప్రారంభమయ్యెను కవిత్వమూ, ఆహ్లాదజనకములలో నొకటిగనుక స్వామిరాక పండుగవంటిదేనని వెంకటరావుగారు చెప్పిరి. కవిగారు,, మనల్ని ఆటూకొనిజలలలో నేపుట్టిపెరిగిన'' వారనువిషయమును ప్రత్యేకసంతోషాస్పదముగ చేర్చిరి.

తెలుపుకోటంతో ఓ అంత మారంనుంచి యెగబోసు కొంటూవొచ్చి మాదరో జాలుగాన కవితామాధుర్యంచే ,,మమ్మల్ని'' ఓలలాడించబోయ్యే ,,ఏమి'' ప్రత్యుపకారముచేయుటకు ,,మావద్ద'' మాన్యాలుగాని శాలువలుగానిలేవనియు, భక్తిశ్రద్ధలుమాత్రమే తమకు సాధ్యమైనవనియుచెప్పి వెంకటరావుగారు ,,మా ఆనే తనవసంతగానంతో మైమరిపించే ఆలోయలకు మేమే యీయాయుం!'' అనే నివదర్శనాన్ని చూపి స్వాగతమిచ్చిరి.

ది సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడ్

హెడ్ ఆఫీసు:—బొంబాయి

బ్రాంచీలు:—అహమ్మదాబాదు; అమృతసరు; ఆగ్రా; ఔరంగాబాదు; కలకత్తా; కాన్పూరు; ఢిల్లీ; గోరఖ్పూరు; హాపూరు; హైదరాబాదు-దక్కన్; హైదరాబాదు-సింధు; జాల్నా; జలగావ్; కరాచి; లాహోరు; లాతూరు; లక్నో; లుధియానా; రంగూను; రాయచూరు; శ్రైలు; శంషీర్ గంజు; సికింద్రాబాదు; మూరతు; వరంగల్లు.

ఇంతేగాక యింకను ౩౦ పేఆఫీసులు ఉన్నవి.

౧౫—౧౧—౧౯౩౮ వరకు లెక్కల ప్రకారము

అప్పులు		ఆస్తి	
వాటాలు సైకొనబడిన మూలధనము...	రూ ౩,౩౮,౦౦,౦౦౦	నగదు నిల్వలు, ప్రభుత్వముపై ఓవరు డ్రాఫ్టులు, ఇతరములైన అధర్ సెక్యూరిటీలు.	రూ. ౩,౯౫,౫౫,౦౦౦
చెల్లించబడిన మూలధనపువాటాలు...	రూ ౧,౬౭,౦౦,౦౦౦	ప్రభుత్వపు, మరియు యితర సెక్యూరిటీ లపై అప్పులు	రూ. ౩,౫౮,౨౪,౦౦౦
రిజర్వు మరియు కంటిజెన్సీ ఫండు	రూ ౪౦,౦౦,౦౦౦	డిస్కౌంటుచేయబడిన బిల్లులు ...	రూ. ౪౪,౩౫,౦౦౦
డిపాజిట్లు, బ్యాంకులకును, చెల్లింప వలసిన బిల్లులకును, యితరము యితరము లను సంబంధించిన అప్పు	రూ ౨౫,౦౫,౯౦,౦౦౦	భూములు, బిల్డింగులు	౧,౦౫,౦౭,౦౦౦
బ్రాంచి లెక్కల పద్దుబాకీలతో వివిధములు	రూ ౩,౦౦,౦౭,౦౦౦	బ్రాంచి లెక్కల పద్దుబాకీలతో సహా వివిధములు	రూ. ౨,౩౩,౦౪,౦౦౦
		దగ్గఱను, బ్యాంకులలోను, యుద్ధపు ఋణ పత్రముల రూపమునను, గవర్నమెంటు సెక్యూరిటీ రూపమునను, ట్రెజరీబిల్లుల రూపమునను, వాటాల రూపమునను, డిబెంచర్ల రూపమునను, ఇతరరూపమున నున్న నగదు	రూ. ౧౫,౧౭,౬౭,౫౫,౦౦౦
	రూ. ౩౦,౪౩,౯౭,౦౦౦		రూ. ౩౦,౪౩,౯౭,౦౦౦.

ప్రతివిధమైనమారకము, బ్యాంకింగువ్యాపారము జరుపబడును.

ఇ. థామస్,
ఏజంటు.
హైదరాబాదు—దక్కన్ బ్రాంచి.

చంద్రిక లోకంపెనీ లిమిటెడ్

రిజిష్టర్డు నెం ౪౫ ఆఫ్ 1934—35

(ఇండియన్ కంపెనీస్ ఆక్టు VII ఆఫ్ 1913 ప్రకారము రిజిష్టరు చేయబడినది)

రిజిష్టర్డు ఆఫీస్—యల్లాయపాలెం, నెల్లూరుజిల్లా

అధికారముపొందిన

మూలధనము రు ౨౦,౦౦౦ లు

వడ్డీలేకనే హామీ, జామీనులు కోరకనే, సులభ వాయిదాలపై తీర్చుకొనలాగున మాకంపెనీ రూల్సుప్రకారము **రు ౫,౦౦౦ ల వరకు అప్పులివ్వబడును.** భారత దేశమందంతటను, బర్మా సిలోను దేశములందును, మంచిస్థితిగల్గి, నమ్మిక, పలుకుబడి, మర్యాదగల్గినవారు, బోనసుతోగూడిన మంచి జీతముపై సోల్ ఏజంటు, ఏజంటు, సబ్ ఏజంటు, ఉద్యోగములకు వెంటనేకావలయును.

మేనేజింగ్ డైరెక్టరు

స్వతంత్రము పొందుటకు



ఉద్యోగపు దాస్యమునుండియు, నిరుద్యోగపు విచారమునుండియు స్వతంత్రత పొందుటకు

స్టార్ ఏజన్సీ తీసికొనుడు.

౧. జీతము లేక మంచికమీషను	౪. శాశ్వతోద్యోగము
౨. పరంపర జీతము	౫. అందరికి ఉపయోగపడు పద్ధతులు
౩. ప్రావిడెంటు ఫండు లాభములు	౬. మీ ఆయుమునకు కోరదగిన బీమాలు

మా విజయము స్థిరము

ఏలనవగా:— మా పట్టాలు రద్దుకానేరవు.
అనేక్తతి లాభములు ప్రతి పట్టాకును గలవు.
స్వల్పసొమ్ము హెచ్చుగ చెల్లించిన, ఆకస్మికప్రమాదములవలనిలాభములుగలవు.
మా నిశ్చలత్వము నిస్సందేహము.
పాలిసీలు హాలీనాణెములో నివ్వబడును.

వివరములకు వ్రాయుడు:—

ది స్టార్ ఆఫ్ ఇండియా ఐ & జి అష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

(మదరాసు)

పి. యస్. శాస్త్రి,
విజయరాష్ట్రీయమునకు
డివిజనల్ ఆర్గనైజర్.

బ్రాంచి: హనుమకొండ.

శ్రీలక్ష్మీ పండ్లపొడి

యీపండ్లపొడి పండ్లనుపరిశుభ్రము చేయుటయేగాక అన్ని వాధులుపోగొట్టును. నొప్పులు, వాపులు, చీము కారుట మొదలగు బాధలను చాలామందికి. అన్ని కొట్లయందు దొరకును. ధారా మితి. రెండుదరహాలుపున్నవి. పొట్లం ౧ కి. ఏకఅణా ఒక సారివాడినమీకే తెల్యును. పి. యల్. నారాయణ అందుకో. హోలుసేలుజెంట్లు, అందు కమీషను యేజంట్లు. ప్రొప్రయిటరు, హైదరాబాదు.

భగవాన్లాల్ నారాయణ్ జీ అత్తరు వ్యాపారము
మహబూబ్ గంజ్ హైదరాబాదు

మావద్ద అన్నివిధములైన స్వచ్ఛమైన అత్తరు తైలములు అగరుబత్తీలు కుంకుమపూవు వాయిసబ్బులు జర్దా మొదలగునవి అమ్మబడును.



మావద్ద అమెరికా దంతములు (శ్లేష్మమునకు నిల్చి) హెకోలైట్ ప్లేటులో మా అనుభవతతిగా తయారుచేయబడును. ఒకసారి కట్టించుకొనిన తమజీవితకాలములో తిరిగికట్టించుకొన అవసరములేదని గ్యారంటి యివ్వగలము. పండ్లనొప్పులు, పుచ్చులు, నోటిదుర్గంధము, ఔషధములచేతను యింజక్షన్ లిచ్చి అద్భుతముగా నివారణచేయగలము. పేదసాదలకుతగు రీతిని చార్జిచేయబడును.

డాక్టర్. ఆర్. యస్. దుర్గయ్య, దంతవైద్యులు
దవాఖాన-నిక్కర అందులో,
సుల్తాన్ బజారు హైదరాబాదు-దక్కన్.

ఉచితము ఉచితము

పూర్తి టార్చి ఒకటి ఉచితము

Unbreakable Pocket Watch

ఇదితక్కువ ఖరీదుగల గడియారమే. కాని ఎదియొక్క వత్తిడిని గలదానితో సమానముగ పనిచేయగలదు. గట్టిది. అందముగ తయారుచేయబడినది, దీనిని మాపు వెంటనుగలది, పగిలిపోనిఅది ను. దీని ఒక్కొక్కటి రూ. ౩ పూర్తి టార్చి ఒకటి ప్రతిగడియారముతోను ఉచితముగ నియ్యబడును. దీని అమె సంపూర్తిగా తృప్తికలుగనిచో దానిని వాపసుజేయుడు, మేము దానిపూర్తివెలను తిరిగివాపసు చేయగలము. ఇటువంటి యారములు నిర్మోకడియారములు, పనికిమాలినగడియారము లమ్మబడుచున్నవి. వాటివిజాలి మోసపోకుడు!

K. Rai & Sons, 30, Barnala, Patiala
tate, Punjab.

గోలకొండపత్రికా
ప్రచురములు

ఉప్పుల విషాదనాటకము	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
సంఘోద్ధరణ	0-6-0
కర్నూలురాజ వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
రఘునాథ	0-1-0
చారుమానారు	0-1-0
పంచముల చరిత్ర	0-2-0
హాలీకర్లాను జంత్రి	0-2-0
కొర్టు రుబాయియ్యతులు 100 కి	2-0-0
ప్రాంసరీనోట్లు ,,	2-0-0

నోటు:—హిందువులపండుగల పత్రికలు ఖర్చైపోయినవి.

REG. No. N. 45

Reg. No. M. 2185

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy